

## తొలి రోజు పది పరీక్ష ప్రశాంతం

వివరాలు లోపలి పేజీల్లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 31
సహర్
ఉ॥ 04 : 43



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 04, ఏప్రిల్ 2023 | 16 పేజీలు



## పార్టీ ప్రకటనకు త్వరలో..
# ముహూర్తం

**పోడు పట్టాల వ్యవహారం పచ్చిమోసం**
**రానున్న కురుక్షేత్ర యుద్ధంలో ధర్మమే గెలుస్తుంది**
**అశ్వారావుపేటలో పొంగులేటి**

అశ్వారావుపేట రూరల్/అశ్వారావుపేట టౌన్ : ప్రభాతవార్త

అందరూ ఎదురు చూస్తున్న శుభఘడియలు సమీపిస్తున్నాయని, అతి త్వరలో తాము ప్రయాణించబోయే రాజకీయ పార్టీని ప్రకటిస్తానని, మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నాడు ఇక్కడ క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటయిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రానున్నది కురుక్షేత్ర యుద్ధమేనని, ఎవరెన్ని కుయుక్తులు పన్నినా చివరికి ధర్మమే విజయం సాధిస్తుందన్నారు. మన మనసుల్లో కల్మషం లేనప్పుడు దేవుడు-ప్రకృతి కూడా మనను ఆదరిస్తాయని, కేవలం ఇదే ఆత్మవిశ్వాసంతో 2014 నాటి ఎన్నికల్లో కూడా ఆశించిన ఫలితాలను పొందగలిగామని గుర్తుచేశారు. ఎన్నికల సమయానికి మాయమాటలు చెబుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణా సమాజాన్ని నిలువునా మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు పొంగులేటి. ఇప్పుడు మళ్ళీ కొత్తగా "పోడు పట్టాలి స్తామంటూ" వంచన

2లో...





## క్వాలిటీ కంట్రోల్ టెండర్‌పై కలెక్టర్..
# సీరియస్

కొత్తగూడెం మున్సిపాలిటీ, ఏప్రిల్ 3 – ప్రభాతవార్త: కొత్తగూడెం మున్సిపాలిటీలో క్వాలిటీ కంట్రోల్ టెండర్‌లో జరిగిన అవకతవకలు, ఏకపక్షంగా టెండర్ ఇచ్చిన అంశాలపై జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ సీరియస్ అయ్యా రు. 'వార్త' దినపత్రికలో ఇటీవల ప్రచురితమైన కథానికి ఆయన తీవ్రంగా స్పందించారు. వెంటనే

- 'వార్త' కథనానికి స్పందించిన కలెక్టర్
- వివరణ ఇవ్వాలని కమిషనర్, డీఈకి మెమోలు
- స్పెసల్ ఆఫీసర్‌గా ఇరిగేషన్ అధికారి అర్జున్‌రావు నియామకం
- అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ నాయకుల డిమాండ్
- రూ.15 లక్షల డస్ట్‌బిన్‌ల కొనుగోలుకు కౌన్సిల్ తీర్మానం జరిగిందా.?
- గూడెం మున్సిపాలిటీలో గందరగోళానికి కారుకులు ఎవరు.?

2 లో..









వివరాలు మెయిన్‌లో...

## జార్ఖండ్‌లో మావోయిస్టులకు..
# ఎదురుదెబ్బ

**ఎదురు కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి**
**రెండు ఏకే47 తుపాకీలు స్వాధీనం**



## పేదలు, రైతుల సంక్షేమమే..
# బీఆర్ఎస్ ధ్యేయం

**ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి నిరంజన్ రెడ్డి**



16లో...

## దిగ్విజయంగా ..
# పోషక పక్వాడ

**ప్రత్యేకంగా అభినందించిన కలెక్టర్ అనుదీప్**

16లో...



## పార్టీ ప్రకటనకు త్వరలో ముహూర్తం

**(మొదటి పేజీ తరువాయి..)**

చేయడానికి నానా అగచాట్లు పడుతున్నారని, గడచిన ఎనిమిదేళ్ళుగా రాష్ట్రంలోని ఏజన్సీలో ఈ సమస్య పేరుకుపోయి.,పేద గిరిజన కుటుంబాలు నలిగిపోతున్నా, కనీసం ఈవైపు కన్నెత్తి చూడని ముఖ్యమంత్రి, ఇప్పుడు మాత్రం హడావిడిగా ఏదో ఒరగబెట్టేస్తానంటూ కొత్త మొసానికి తెరలేపారని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి చివరికల్లా ఇంకేముంది.,అందరికీ పట్టాసర్టిఫికెట్లు ఇచ్చేస్తానని సాక్షాత్తూ అసెంబ్లీలోనే ప్రకటించి, ఏప్రిల్ వచ్చేసినా అతీగతీ లేదన్నారు. పైగా సంబంధిత మంత్రి ఈవిషయంలో చేసిన తాజా ప్రకటన కూడా అసంబద్ధంగా అయోమయంగా ఉన్నదని, తొలివిడతగా కొందరికి పట్టాలిచ్చి, మలివిడతలో ఇంకొందరికి అంటూ సన్నాయినొక్కులు నొక్కారని, ఇక్కడే వీళ్ళ నిలకడలేని తనం బయటపడుతున్నదన్నారు. రాజకీయాల్లో అవసరమైంది కేవలం మాటమీద నిలబడగలిగే తత్వమేనని, ఎన్నికల సమయంలో పబ్బం గడుపుకుని, ఆ తరువాత ప్రజలతో అవసరం తీరిపోయిందన్న చందంగా ప్రవర్తించే వ్యక్తులకు, వ్యవస్థలకు కాలం చెల్లిందన్నారు. తాను ఈ విషయంలో కట్టుతప్పని వ్యక్తిని కాబట్టే, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా లక్షలాది అభిమానులు ఈరోజున నా వెంట ఉంటూ, అసలు ఏపార్టీనోకూడా తెలయకున్నా కూడా ఆదరిస్తున్నారని, నిజంగా తాను అదృష్టవంతుణ్ణని.,తనపై నమ్మకం ఉంచుతున్న వారందరికీ రుణపడి ఉంటానని శ్రీనివాసరెడ్డి అన్నారు. పూటకోమాట చెబుతూ సమాజాన్ని వంచిస్తున్న కెసిఆర్ సర్కార్‌కి ప్రజలంతా బుద్ధి చెప్పాలని, తెలంగాణా వ్యాప్తంగా కరుడుగట్టిన తెలంగాణా వాదమున్న ప్రాంతాల్లోనే., వీళ్ళ నిజస్వరూపమేంటో తెలిసిపోయిందని, ఎల్లకాలం ఎవర్నీ మోసం చేయలేరని, ఈ సర్కార్‌కి కౌంట్‌డౌన్ మొదలయిందన్నారు. క్యాంపు కార్యాలయాలన్నీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటాయని, ఎవరికి ఏ సమస్య వచ్చినా తోడుగా ఉంటామన్నారు. తమ తరఫున నిలబడబోతున్న అబ్యర్థులందరూ అఖండ విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**ఓటుకి నోటు ముద్దాయిలకు మాట్లాడే అర్హత లేదు : మువ్వా విజయబాబు**

ఈ సభలో మాట్లాడిన మువ్వా.విజయబాబు ఆసక్తికర విమర్శలు చేశారు. సత్తుపల్లి రాజకీయం చాలా బాధాకరంగా ఉన్నదని, తమపై మానసిక దాడులు చేస్తూ నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని, ఇది వాళ్ళ వల్ల కాదని ధ్వజమెత్తారు. అవినీతి అక్రమాలంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని, వీళ్ళు గతంలో ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికి జైలుకి వెళ్ళిరాలేదా, ముందు మీ మీద పడ్డ అభియోగాలు నిజం కాదని నిరూపించుకోండి అంటూ ఆయన దుయ్యబట్టారు. పొంగులేటి రూపొందించిన ఆత్మీయసమ్మేళనాల కాన్సెప్ట్‌ని కాపీ కొట్టి, ఈరోజు బిఆర్‌ఎస్ అదే దారిలో నడుస్తున్నదని, ఈ కార్యక్రమాల్లో అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మువ్వా విరుచుకుపడ్డారు. తెలుగుదేశం లోంచి టిఆర్‌ఎస్‌లోకి జంప్ చేసిన వాళ్ళుకూడా పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడుతుంటే వినేవాళ్లు అసహ్యించుకుంటున్నారనే స్ర్పుహకూడా లేకపోవడం శోచనీయమన్నారు. మీలా దౌర్జన్యాలు చేయాలంటే మాకు నిముషం పట్టదని, కానీ అది మా విధానం కాదని సత్తుపల్లి బిఆర్‌ఎస్‌ని హెచ్చరించారు. ఇక్కడ తాగుబోతులెవరూ లేరని, అయినా పదే పదే ఆ అడ్డగోలు మాటలే మాట్లాడుతున్న వాళ్ళు.., కెసిఆర్ అలవాట్లగురించి ఒక్కసారి ఆలోచించుకోవాలని ఎద్దేవా చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో జారె విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సభలో ఎన్నికల అబ్యర్థి జారె ఆదినారాయణ, సీనియర్ నాయకులు జూపల్లి.రమేష్ లు కూడా మాట్లాడుతూ ఇవే విషయాలను ఉటంకించారు.

## క్వాలిటీ కంట్రోల్ టెండర్‌పై కలెక్టర్ సీరియస్

**(మొదటి పేజీ తరువాయి..)**





ఈ అంశంపై వివరణ ఇవ్వాలని వెంటనే కమిషనర్, డీఈకి మెమోలు జారీ చేశారు. అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌డేలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అసలు వాస్తవాలు ఏంటో... అవినీతి అక్రమాలకు పాల్పడింది ఎవరో తెలియజేయాలని, వెంటనే ఈ అంశంపై విచారణ జరిపి పూర్తి నివేదికను అందజేయాలని స్పెషల్ ఆఫీసర్‌గా ఇరిగేషన్ ఆఫీసర్ అర్జున్‌రావును నియమించారు. అవినీతికి పాల్పడిన అధికారులు ఎవరైనా సరే ఊపేక్షించేది లేదని అన్నారు. అదే విధంగా డస్ట్‌బిన్‌ల కొనుగోలు జరిగిన అవినీతిపై కూడా విచారణ జరపాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అసలు దోషులు ఎవరు, ఎవరికి తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా కొనుగోలు చేసిన అంశంపై కూడా వివరణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించినట్లు అవగతమవుతోంది.

**– క్వాలిటీ కంట్రోల్ టెండర్‌పై కలెక్టర్ సీరియస్**

కొత్తగూడెం మున్సిపాలిటీలో రూ.150 కోట్ల క్వాలిటీ కంట్రోల్ టెండర్‌పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇదంతా ఎవరు చేస్తున్నారా అని ఆలోచిస్తే మాత్రం... అదంతా అధికారులకే చెందుతుందని చెప్పక తప్పదంటూ ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు చెప్తున్నారు. ఆ విషయాన్ని వార్తా పత్రిక బహిర్గతం చేసింది. దీంతో స్పందించిన కలెక్టర్ అధికారులపై సీరియస్ అయ్యారు. రూ.150 కోట్ల వర్కులకు గాను ఇందుకు క్వాలిటీ కంట్రోల్‌ను చెక్ చేసేందుకు కంపెనీలను పిలిచి ఎలా టెండర్ కేటాయించారు... లేదా వారికి నచ్చిన సంస్థలకే కట్టబెట్టారా, ఎలిజిబుల్ లేదు అంటూ సాకులు చూపించారా... ఆఫ్ లైన్‌లోనే టెండర్లు ఎందుకు పిలిచారనే కోణాల్లో విచారణ చేయాలని ఆదేశించినట్లు తెలుస్తోది. అసలు టెండర్ ఓపెన్ చేయకుండానే రిజెక్టు చేయడం వెనుక ఆంతర్యమేంటి, కేవలం తమకు అనుకూలంగా ఉన్న కంపెనీకే టెండర్‌ను కట్టబెడితే చర్యలు తప్పవంటూ కలెక్టర్ సీరియస్ అయ్యారు. రూ.15 లక్షల వ్యయంతో ఒక కాంట్రాక్టర్ ద్వారా డస్ట్‌బిన్‌లను ఎలా తెప్పిస్తారు... పాలకవర్గం ఆమోదం లేకుండా, ఎలాంటి బిల్లులు పెట్టకుండానే కొనుగోలు చేయడం ఏంటని, ఇందులో కూడా సుమారు రూ.6 లక్షల వరకు మోసం చేసినట్లు అధికార పార్టీ కౌన్సిలరు తీవ్రంగా వ్యతిరేకించిన తీరును బట్టి కలెక్టర్ ఏ మేరకు అధికారులపై సీరియస్ అయ్యారో తెలుస్తోంది.

**– కలెక్టర్‌ను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు**

కొత్తగూడెం మున్సిపాలిటీలో అధికార పార్టీ కౌన్సిలర్లకు తెలియకుండానే అధికారులు తమకు నచ్చిన వారికి, తమకు భారీగా పర్సంటేజీలు ఇచ్చే వారికే టెండర్లు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమను అవమాన పర్చేలా అధికారుల తీరు ఉంటోందని, అసలు అధికార పార్టీ కౌన్సిలర్లు అంటే అధికారులు సరైన మర్యాద ఇవ్వడం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే క్వాలిటీ కంట్రోల్ టెండర్ పేరుతో జరిగిన అవినీతి, అక్రమాల్లో, డస్ట్‌బిన్‌ల కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తే అసలు వాస్తవాలు బయటపడతాయంటూ కౌన్సిలర్లు ముక్తకంఠంతో కోరుతున్నారు. అయితే సోమవారం కలెక్టరేట్‌లో జరిగని గ్రీవెన్స్‌డేలో పాల్గొని ఈ అంశంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు బీఆర్‌ఎస్ నాయకులు మోరె భాస్కర్, బీమా శ్రీధర్, యూసుఫ్, రావి రాంబాబులు తెలిపారు.

**– కౌన్సిల్‌కు తెలియకుండానే ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు: బీమా శ్రీవల్లి, వార్డు కౌన్సిలర్**

క్వాలిటీ కంట్రోల్ టెండర్‌పై, డస్ట్‌బిన్‌ల కొనుగోళ్ల విషయంలో కూడా కౌన్సిల్‌కు తెలియకుండానే ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. మీకు పవర్ ఉంటే సరిపోతుంది. మాకు చెప్పవద్దా. ఎలాంటి బిల్లులు ఎందుకు చూపడం లేదు. కలెక్టర్ గారు అనుమతి ఇచ్చారా.. లేదా కౌన్సిల్ తీర్మానం చేశారా. మీకే పవర్ ఉంటే కౌన్సిల్‌కు చెప్పకుండానే మీ సొంత నిర్ణయాలు తీసుకోవడం సరికాదు. క్వాలిటీ కంట్రోల్ టెండర్ లో జరిగిన అవినీతి అక్రమాలపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఈ విషయంపై కలెక్టర్ సార్ కమిషనర్, డీఈలకు మెమోలు కూడా జారీ చేశారు. ప్రభుత్వ సంస్థలకు టెండర్ ఇవ్వాల్సి కానీ... ప్రైవేట్ ల్యాబ్‌లకు ఎందుకు ఇచ్చారని ఆమె ప్రశ్నించారు.



## ప్రశాంతంగా ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడన మండల వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలో మూడు పరీక్షా కేంద్రాలు, ఉప్పుపాక ఒక పరీక్ష కేంద్రంలో పరీక్షలు జరిగాయి. మండల కేంద్రమైన బూర్గంపహాడ్ జడ్పీహెచ్‌ఎష్‌లో విద్యార్థులు మొత్తం 150 మందికి 150 మంది విద్యార్థులు, జిహెచ్‌ఎస్ పాఠశాలలో 167 మందికి 167 మంది విద్యార్థులు, టిఎస్‌ఆర్‌ఎస్‌జి పాఠశాలలో 170 మందికి 170 మంది విద్యార్థులు, మండల పరిధిలోని ఉప్పుసాక ఏహెచ్‌ఎస్ పాఠశాలలో 153 మందికి 150 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాశారు. ఏహెచ్‌ఎస్ ఉప్పుసాక పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు మండల విద్యాధికారి కార్యాలం సిబ్బంది తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. ప్రథమ చికిత్స విభాగంతో పాటు మంచినీరు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంది. రెవెన్యూ తహసిల్దార్ భగవాన్‌రెడ్డి, ఎస్సై సంతోష్‌కుమార్ పరీక్షా కేంద్రాలను సందర్శించారు.

## దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో పోరాడాలి

**-సిపిఐ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి ముసలి సతీష్**

**చర్ల ప్రభాతవార్త:**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రధాన పాత్ర పోషించి నిజాం నిరంకుశత్వ దాడులను ఎదిరించి నిలబడి పోరాడిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు కామ్రేడన దొడ్డి కొమురయ్య అని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు. సోమవారం కొమరయ్య 96వ వర్ధంతి సభ దండుపేట గ్రామంలో పాముల సాంబ అధ్యక్షతన సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కరివెండి గ్రామంలో జన్మించిన కామ్రేడ్ దొడ్డి కొమురయ్య భూస్వాములకు, నిజాం రాజులకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజలకు భూములను పంచి పెట్టిన చరిత్ర ఉందని గుర్తుచేశారు. ఆంధ్ర మహాసభ పిలుపుతో తన ఊరిలోని తన జిల్లాలోని చుట్టుపక్కల గ్రామాలలో మొత్తం కూడా ఆంధ్ర మహాసభ సందేశాన్ని వినిపించి యువతను, విద్యార్థులను ఆకర్షించడంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. భూస్వాములపై తిరుగుబాటు చేసినటువంటి చరిత్ర కలిగి నిజాం రాజులను తరిమికొట్టిన చరిత్ర కూడా ఉందని గుర్తు చేశారు. తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో ప్రధాన పాత్ర పోషించిన పేద రైతులకు అండగా నిలబడ్డారని అన్నారు. ఆయన స్ఫూర్తితో నేడు యువత ముందుండి సామ్రాజ్యవాదంకు వ్యతిరేకంగా తెల్లదొరలు హిందుత్వ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చింటు, సిద్ధు, రాము, బద్రి, రమేష్, లక్ష్మి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కామిరెడ్డి నాగిరెడ్డికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ జర్నలిస్టు అవార్డు వరించింది. హైదరాబాదులో డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ జాతీయ మహాసభలో ఆదివారం సాయంత్రం ఆయనకు ఈ అవార్డు ప్రధానం చేశారు. 25 సంవత్సరాలకు పైగా జర్నలిస్టుగా పనిచేసి, నేటికీ పాత్రికేయుడిగా కొనసాగుతున్న ఆయన 2022-23 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు పొందారు. 1998 నుంచి ఈనాడు, వార్త, దిశ పత్రికలలో వివిధ స్థాయిలలో పనిచేసిన నాగిరెడ్డి, ప్రస్తుతం వాస్తవం డిజిటల్ పత్రికలో భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధిగా పాత్రికేయ ప్రస్థానం కొనసాగిస్తున్నారు. ప్రజా సమస్యలు, రాజకీయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజల జీవన స్థితిగతుల గురించి ఆయన పలు పరిశోధనాత్మక, విశ్లేషణాత్మక, నేర, మానవీయ కథనాలు రాశారు. పలు సందర్భాల్లో పలువురి నుంచి ప్రశంసలు, విమర్శలు పొందారు. సీనియర్ జర్నలిస్టు నాగిరెడ్డి ఉత్తమ జర్నలిస్టుగా అవార్డు పొందడం పట్ల బూర్గంపహాడబ్ మండలంతోపాటు భద్రాద్రికొత్తగూడంఎ జిల్లాలో పలువురు పాత్రికేయులు, ప్రముఖులు, అధికారులు, సంఘ సేవకులు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## - మాజీ మంత్రి సంభాని





*తల్లాడ, ఏప్రిల్ 03, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా సోమవారం మండల పరిధిలోని బిల్లుపాడు, కొత్త వెంకటగిరి, రామచంద్రాపురం, వెంకటరాముడు తండా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించి, ఇంటి ఇంటికి తిరుగుతూ రాహుల్‌గాంధి సందేశాన్ని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, స్టేట్ ఎస్సీ డిపిటి కన్వీనర్ కొండూరు కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, కిసాన్ సెల్ కృష్ణారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్, మండల ఎస్సీ సెల్ నాయకులు వెంకటేశ్వర్లు, మండల బిసి సెల్ నాయకులు రాఘవ, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, కాంగ్రెస్ నాయకులు ప్రకాష్‌రావు, దొబ్బా భద్రం, వెంకట రామయ్య, భూషణం, శ్రీను, కెవి. నాయుడు, జమాల్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాప్ ద్వారా నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలి



*తల్లాడ, ఏప్రిల్ 03, ప్రభాతవార్త*

రేషన్ షాప్‌ల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలని ప్రగతిశిల మహిళా సంఘం మండల అధ్యక్షురాలు జి. పుల్లమ్మ డిమాండ్ చేశారు. అన్నారుగూడెం గ్రామంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేరో ఐదు కేజీలు సన్నబియ్యం, కంది పప్పు, మంచి నూనె, పంచదార, టీపొట్లం, గోధుమలతో పాటు ఇతర నిత్యావసర సరుకులు ఉచితంగా పంపిణీ చేయాలని, లేని యెడల రాబోయే కాలంలో సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చాపలమడుగు రావేలు, కలమ్మ, సైదమ్మ, అక్కమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్ వద్ద గ్రామస్థుల ధర్నా

### సింగరేణి బొగ్గు లోడింగ్ పాయింట్ వద్ద ఉద్రిక్తత

### పోలీసులు, గ్రామస్థుల మధ్య వాగ్వివాదం



*సత్తుపల్లి, ఏప్రిల్ 03, ప్రభాతవార్త:*

సత్తుపల్లి సమీపంలోని కిష్టారం సీహెచ్‌పి వ ద్ద జేవీఆర్ ఓసీ

మరియు కిష్టారం ఓపెన్ కాస్టు గనులలో ఉత్పత్తి అవుతున్న బొగ్గును ఇక్కడ నుంచి లోడింగ్ చేస్తున్న సమయంలో దుమ్ము, దూలి ప్రభావంగా నానా ఇబ్బందులు పడుతన్నామని అంబేద్కర్ నగర్‌కు చెందిన గ్రామస్థులు సోమవారం రైల్వే ట్రాక్ వద్ద ధర్నాకు దిగారు. పై రెండు ఓసీలలో ప్రతి రోజు ఉత్పత్తి అయ్యే 40 వేల టన్నుల బొగ్గు రైలు ద్వారా రవాణా జరుగుతుంటుంది. సైలో బంకర్ వద్ద రైలు ద్వారా రవాణా చేసే బొగ్గు నిత్యం సైలో పాయింట్ వద్ద రైలు వేగన్‌లకు నింపే బొగ్గు నింపే సమయంలో దుమ్ము,దూలి విపరీతంగా రావడంతో సమీపంలోని కిష్టారం, అంబేద్కర్ నగర్‌ల వాసులకు విపరీతమైనటువంటి దుబ్బ రావడంతో రకరకాల వ్యాధులకు గురువుతున్నామని, గతంలో సింగరేణి అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని, సోమవారం గ్రామస్థులంతా ఏకమై రైల్వే ట్రాక్ వద్దకు వచ్చి ఆందోళనలకు దిగారు. సింగరేణి అధికారులు డౌన్ డౌన్ .. దుమ్ము దూలి నుంచి మమ్ముల్ని కాపాడండి అంటూ నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు సమాచారం తెలుసుకున్న సింగరేణి మరియు పోలీసులు రావడంతో గ్రామస్థులకు పోలీసులకు మధ్య వాగ్వివాదం జరగడంతో ఆ ప్రాంత ఉద్రిక్తత నెలకొంది. ఎస్ఐ పోలీసులు ఆందోళన కారులకు సర్ది చెప్పి విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ పాలకుర్తి సునితరాజు, మారోజు నాగేశ్వరరావు, మారోజు శ్రీనివాసరావు, ఓడపల్లి కోటేశ్వరరావు, ఓడపల్లి కరుణాకర్, పిల్లి పేరయ్య, పాలకుర్తి రజని, పాలకుర్తి సరోజిని, నిర్మిల తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు శిబిరం ప్రారంభం

*మధిర,ఏప్రిల్3ప్రభాతవార్త*



మధిర మున్సిపాలిటీ పరిధిలోని 18వార్డులో సోమవారం కంటివెలుగు వైద్య శిబిరాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండితోక లత జయాకర్, కౌన్సిలర్ అరిగె రజినితో కలిసి ప్రారం భించారు. అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తు న్నద న్నారు. అవసరమైన వారికి కంటిఅద్దాలను ఇవ్వడంతో పాటు శస్త్రచికిత్స అవసరమైన వారికి ఉచితంగా చేయించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కమీషనర్ అంబటిరమాదేవి, వైద్యుడు పృధ్వి, ఆరోగ్యసిబ్బంది, మెప్మా, మున్సిపల్‌సిబ్బంది పాల్గొన్నారు.

## తొలిరోజు టెన్త్‌పరీక్ష ప్రశాంతం



*మధిర,ఏప్రిల్3ప్రభాతవార్త*

రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుండి ప్రారంభమైన పదోవతరగతి పరిక్షల తొలిరోజు పరిక్ష మధిర మండలంలో ప్రశాంతంగా జరిగింది. పట్టణంలోని టివిఎం ఉన్నతపాఠశాల, సిపిఎస్ ఉన్నతపాఠశాల, హరిజనవాడ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నతపాఠశాల, సిరిపురం జడ్పీ ఉన్నతపాఠశాలలో పరిక్షా కేంద్రాలను ఏర్పాటుచేసారు. నిబంధనల మేరకు విద్యార్థులు పరిక్షా కేంద్రాలకు గంటముందుగానే చేరుకున్నప్పటికీ ఐదు నిమిషాల నిబంధన మేరకు అనుమతించే విధంగా అధికారులు చర్యలు చేపట్టారు. పరిక్షా కేంద్రాలలో ప్రాధమికవైద్యసేవలు, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలను ఏర్పాటుచేసారు. సెంటర్ల ప్రాంతాలలో 144సెక్షన్‌లను అమలుచేసారు. మధిర మండలంలో 1037మంది విద్యార్థులు పరిక్షకు హాజరుకావాల్సి ఉండగా, 5గురు గైర్హాజరైనట్లు ఎంఇవో వై.ప్రభాకర్ తెలిపారు.

### పది పరీక్షలకు హాజరవుతున్న బిసి వసతి గృహాల విద్యార్థులు

*సత్తుపల్లి, ఏప్రిల్ 03, ప్రభాతవార్త:*

పదోతరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి జరుగుతుండటంతో కల్లూరు డివిజన్ పరిధిలోని బీసీ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న పదవరగతి విద్యార్థినీ, విద్యార్థులు సోమవారం నుంచి హాజరవుతున్నట్లు డివిజన్ సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమాభివృద్ధి అధాకిర ధార నర్సయ్య ప్రభాతవార్తకు తెలిపారు. ఈ పదోతరగతి పరీక్షలకు డివిజన్ పరిధిలోని 115 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, వారిలో సత్తుపల్లి బీసీ హాస్టల్‌కు చెందిన 12 మంది, కిష్టారంలో 15 మంది, కల్లూరులో 18 మంది, పెనబల్లిలో 25 మంది, అడసర్లపాడులో 20 మంది, చిన్నకోరుకొండలో 14 మంది, ఏన్కూరులో 5 మంది, వెంకటాపురంలో 6 గురు చొప్పున విద్యార్థులు హాజరై పరీక్షలు రాస్తున్నారని, ఆయన చెప్పారు. ఈ పరీక్షలు రాసే పది విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేకంగా రాత్రి సమయాల్లో స్నాక్స్, టీలు సరఫరా చేస్తున్నామని, నూటికి నూరుశాతం పరీక్షలలో మార్కులు సాధించేందుకు ఆయా వసతి గృహాల వార్డెన్‌లు ప్రత్యేకంగా కృషి చేశారని, ఏబిసిడివో నర్సయ్య తెలిపారు.

## నేరాలు-దారుణాలు



## కంటి పరీక్షలను చేయించుకోవాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 3*

పంచాయతీలోని ప్రజలు కంటి పరీక్షలను చేయించుకోవాలని రావోజితండా సర్పంచ్ బానోతు పద్మామోహన్ అన్నారు. సింగరేణి మండలం రావోజి తండా పంచాయతీలో సోమవారం కంటి వెలుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార ్యక్రమం ద్వారా కళ్ల పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లను అందజేస్తున్నట్లు చెప్పారు. కంటిచూపుతో బాధపడుతున్న వారు శస్త్ర చికిత్స అవసరమైన వ్యక్తులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైతే జిల్లా కేంద్రంలో శస్త్ర చికిత్సలు చేస్తారనా న్నరు ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, ఉపసర్పంచ్ చింతా మల్లేశ్వరీ, సిహెచ్‌ఓ భద్రయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ దేవాలయానికి పొంగులేటి వితరణ



*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామ శివారులో గల సమ్మక్క, సారలమ్మ దేవాలయానికి సోమవారం పొంగులేటి వితరణ చేయడం జరిగింది. దేవాలయ నిర్వాహకులు పొంగులేటి శ్రీనన్నను కలిసి సమ్మక్క సారలమ ్మ గుడికి ఇనుప మెస్ నిమిత్తం సహాయం అడుగగా పిఎస్ఆర్ యూత్ సభ్యుల ద్వారా దేవాలయ వివరాలు తెలుసుకొని తక్షణమే రూ.20వేలను అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ, జూపల్లి రమేష్‌ల చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లెల రామలక్ష్మయ్య, బొడ్డు సత్యనారాయణ, పిఎస్ఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని జేసికు వినతి



*పెనుబల్లి, ఏప్రిల్ 03, ప్రభాతవార్త*

పెనుబల్లి మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటి గార్డ్, పేషంట్ కేర్ సిబ్బందికి పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమైఖ్య (ఐఎఫ్‌టియూ) ఆధ్వర్యంలో సోమవారం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న ఏడు నెలల వేతనాలు విడుదల చేయాలని, పిఎఫ్‌లు క్లియర్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియూ జిల్లా కార్యదర్శి జి. రామయ్య, జిల్లా నాయకులు అమర్లపూడి శరత్, కె. శ్రీనివాస్, హాస్పటల్ సూపర్‌వైజర్ మహేందర్, పాపారావు, రమేష్, లక్ష్మి, రామలి, శిరీష, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




## రైతులు తమ పశువులను కాపలా కాసుకోవాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



రైతులు తమ పశువులను కాపలా కాసుకుని పంట పొలాలను రక్షించాలని దుమ్ముగూడెం తహసిల్దార్ కే.చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో పశువుల రైతులకు విజ్ఞప్తి చేశారు. దుమ్ముగూడెం మండల రైతాంగం అభ్యర్ధన మేరకు గోదావరి వరదలు, అకాల వర్షాల కారణంగా మండలంలో పంటలు ఆలస్యంగా సాగుచేయడం వలన పంటలు ఇంకా చేతికి రాలేదని, పశువుల రైతులు తమ పశువులను కాపలా ఖాయకుండా వదిలివేయడంతో పశువులు పంటపొలాలపై పడి పంటను నాశనం చేస్తున్నాయని దీంతో పలువురు రైతులు ఈ విషయాన్ని మండల అధికారుల దృష్టికి తీసుకు వచ్చారని ఆయన తెలిపారు. కావున పశువులు పెంచుతున్న రైతులు తమ పశువులను పంట పొలాల వైపు వెళ్ళకుండా కాపలా కాసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మొదటి రోజు ఎస్ఎస్సీ పరీక్షల్లో ఆరుగురు విద్యార్ధులు గైర్హాజరు

**-ప్రశాంతంగా మొదటి రోజు 10 పరీక్షలు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని మూడు ఎస్ఎస్సీ పరీక్ష కేంద్రాలలో మొదటి రోజు పరీక్షలకు ఆరుగురు విద్యార్ధులు గైర్హాజరయ్యారు. మండల పరిధిలో మూడు పరీక్షా కేంద్రాలు ఉండగా మొత్తం 528 మంది విద్యార్ధులు ఎస్ఎస్సీ పరీక్షలకు హాజరవ్వాల్సి ఉండగా 522 మంది విద్యార్ధులు హాజరయ్యారని, ఆరుగురు విద్యార్ధులు పరీక్షలకు గైర్హాజరయ్యినట్లు దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య తెలిపారు. మండల పరిధిలోని కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాల, జడ్పీహెచ్ఎస్ నర్సాపురం, ఏహెచ్ఎస్ కొత్తపల్లి గ్రామాలలో ఎస్ఎస్సీ పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. ఈ పరీక్ష నిర్వహణకు ఛీఫ్ సూపరింటెండెంట్‌లు కే.సోమశేఖర్, ఎం.మోతీరు, ఎస్.వీరాకుమారి, కే.వీ.కాంతారావులు వ్యవహరించగా డిపార్టుమెంటల్ అధికారులుగా ఎస్.హనుమంతరావు, కే.బొ్రయ్య, ఏ.శంకర్‌రావులు విధులు నిర్వహిస్తున్నారని ఎంఈవో తెలిపారు. కాగా మొదటి రోజు ఎస్ఎస్సీ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి.

## పశువుల నుండి పంట పొలాలను కాపాడాలి

**-దుమ్ముగూడెం తహసిల్దార్, ఎంపీడీవో,**

**పోలీసులకు రైతులు ఫిర్యాదు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ము గూడెం మండలంలో పశువులను వదిలివేయడంతో చేతికి అందివస్తున్న పంటలు నాశనం అవుతున్నాయని పశువుల భారి నుండి పంటలను రక్షించాలని మండలంలోని పలువురు రైతులు దుమ్ముగూడెం తహసిల్దార్ కే.చంద్రశేఖర్, ఎంపీవో ముత్యాలరావు, సీ.ఐ దోమల రమేష్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. పశువులను వదిలివేయడం వల్ల పల్లె ప్రకృతి వనాలు, హరితహారం మొక్కలు, రైతులు పండించే పంటలు ధ్వంసం అవుతున్నాయని, పశువులు పెంచుతున్న రైతులు తమ పశువులను కాపలా కాసుకునే విధంగా చర్యలు తీసుకుని తమ పంటలను కాపాడాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు చేసిన వారిలో ఎంపీపీ రేసులక్ష్మి, ఎంపీటీసీ యలమంచి వంశీ, గంగోలు సర్పంచ్ మోహన్‌రావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు ఓబీసీ, ఇంటింటికి బీజేపీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్తం:*

భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి నివాసం నందు మండల కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ముందుగా పల్లె పల్లెకు ఓబీసీ, ఇంటింటికి బీజేపీ నినాదంతో రాష్ట్ర ఓబీసీ కమిటీ పిలుపుమేరకు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సత్యవతి మాట్లాడుతూ.. బీసీల ఐక్యత తోనే రాజ్యాధికారం రావాలని, బీసీలను రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని, మన రాష్ట్ర క్యాబినెట్‌లో ముగ్గురు బీసీ మంత్రులు మాత్రమే ఉన్నారని, నిజానికి 8 మంది మంత్రులు ఉండాలని, కేసీఆర్ గుర్తించడం లేదని, బీసీలను అనగదొక్కాలని చూస్తున్నారని, బీసీ ఓట్లతో గెలిచి, బీసీలకు మాయ మాటాలు చెప్పి గద్దెనెక్కారు. బీసీలకు కార్పొరేషన్ ద్వారా లోన్లు



ఇవ్వట్లేదని, వెంటనే కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇప్పించాలని, బీసీ బందు కూడా అమలు చేయాలని, బీసీలను విధాల ఆదుకోవాలని, ధనిక రాష్ట్రానిన అప్పులపాలు చేసిన కేసీఆర్ గద్దె దిగే రోజులు త్వరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భద్రాచలం నియోజకవర్గ కో కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్రావు, ప్రధాన కార్యదర్శులు చెలుబోయిన వెంకన్న, త్రిబుల్ ఎక్స్ చక్రవర్తి, ఓబీసీ జిల్లా కార్యదర్శి పీసీ కేవశ్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బోడ సత్యనారాయణ, ఓబీసీ మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, దళిత మోర్చా మండల అధ్యక్షులు క్రాంతిబాబు, ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాసరావు, కొంజర్ల ముక్తేశ్వరరావు, సూరత్ సుదర్శన్, మండల కార్యదర్శి కలసాని శ్రీనివాస్, యువ మోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, అల్లాడి వెంకటసుబ్బయ్య, మహేష్, ఎస్ఎల్ఎన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్షలకు సిద్ధం అవుతున్న నిరుపేద విద్యార్ధినికి ఆర్ధిక సహాయం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



గ్రూపు 2 పరీక్షల్లో క్వాలిపై అయి ప్రశ్నా పత్రాలు లీక్ అయి పరీక్షలు రద్దు అయినందువలన తీవ్ర ఆర్ధిక ఇబ్బందులు పడుతున్న భద్రాచలం పట్టణానికి చెందిన బాసిపోగు భవాణి దివ్యాంగురాలు(మూగ, చెవిటి) భవిష్యత్ కోచింగ్, మెటిరియల్ అవసరాలకోసం యుఎస్ఏలో నివాసముంటున్న హైదరాబాద్ వాసి కుమార్ రూ.15వేలు ఆర్ధిక సహాయం అందజేశారు. భవాణి గురించి, ఆమె కుటుంబం గురించి సోషల్ మీడియాలో వచ్చిన కథనానికి స్పందించిన కుమార్ హైదరాబాద్‌కి చెందిన వీ.శ్రీవ్యాల్, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు శరత్ ద్వారా కుమార్ పంపిన రూ.15వేలను బండారు చందర్రావు(బీసీఆర్) ట్రస్ట్ నుండి ప్రముఖ వైద్యులు డాక్టర్ పవన్‌కుమార్ చేతులమీదుగా బండారు చంద్రారావు, ట్రస్టు సభ్యులు బాసిపోగు భవాణికి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ.. యుఎస్ఏలో ఉన్న కుమార్, హైదరాబాద్‌కి చెందిన శరత్ స్పందించి సహాయం చేయడాన్ని అభినందించారు. మానవత్వం కలిగిన ప్రతి ఒక్కరు భవానికి సహాయం చేయాలని కోరారు. సమాజం అండగా ఉంటే వైకల్యాన్ని ఎదిరించి ప్రతిభను చూపించి భవాని మంచి ఉద్యోగం సాదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పరీక్ష రద్దు అయిందనే ఆందోళన మానశిక వత్తిడికి అధికమిచి ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ పవన్‌కుమార్ కూడా తన వ్యక్తిగతంగా రూ.5వేలు ఆమెకు సహాయం అందింఆరు. బండారు చంద్రరావు(బీసీఆర్) ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీసీఆర్ ట్రస్ట్ నిర్వహకులు కే.బ్రహ్మాచారి, ఎంబి.నర్సారెడ్డి, గడ్డం స్వామి, మర్లపాటి రేణుక, ఎన్.లీలావతి, డి.లక్ష్మి, బి.కుసుమ, యూ.జ్యోతి, కే.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీ కొని వ్యక్తికి తీవ్ర గాయాలు

*సారపాక ప్రభాతవార్త :*

భద్రాచలం నుండి సారపాక వైపు బైక్ వస్తున్న ఓ వ్యక్తిని గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీ కొనిన సంఘటనలో బైక్‌పై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం .. భద్రాచలం సారపాక వైపు వస్తున్న ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని ట్రాక్టర్ సారపాక నుండి భద్రాచలం వైపు అతివేగంతో వెళ్తూ ఢీ కొన్నది. దీంతో స్థానిక పోలీసులకు, 108కు సమాచారం అందింఆరు. 108లో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి క్షతగాత్రుడిని తరలించారు. ఈ ఘటనపై పోలీసులు సమాచారం సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ

*పినపాక ప్రభాతవార్త:*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ గుమ్మడి గాంధీ సోమవారం ప్రారంభించారు. మండల పరిధిలోని జగ్గారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ గుమ్మడి అనంత అశోక్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలందరికీ కంటి వెలుగు కార్యక్రమంలో నేత్ర సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశ్యంతో కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పర్ణశాలలో స్వామివారికి ఉంజల్‌సేవ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో సోమవారం యాగశాలలో నిత్యహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం స్వామివారికి తిరువారాధన అనంతరం ఉంజల్‌సేవ, తిరువీధి సేవ కార్యక్రమాన్ని శాస్త్రయోక్తంగా వేదపండితులు నిర్వహించారు. అనంతరం ఆరగింపు తీర్ధప్రసాదాల వినియోగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల దేవాలయ సిబ్బంది, ఆలయ వేదపండితులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి ఆర్ధిక చేయుత

*చర్ల ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని విజయకాలనీకి చెందిన పంపన రాము కూతురు అరుణ గత కొంతకాలంగా నాలికపై క్యాన్సర్ వ్యాధి సోకడంతో విశాఖపట్నంలో సర్జరీ చేసి నాలుక తొలగించడం జరిగింది. ప్రస్తుతం ఆమె ఆర్ధిక ఇబ్బందులతో బాధపడుతుంది. మందులు కొనలేని ధయనీయస్థితిలో ఉండటంతో కుటుంబ సభ్యులు మేమున్నాం కమిటీ ఆర్ధిక సాయం కొరకు సంప్రదించారు. దీంతో పలువురు దాతల సహకారంతో వైద్య ఖర్చుల నిమిత్తం రూ.54వేలు వితరణ అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు మేమున్నాం కమిటీ చైర్మన్ నీలి ప్రకాష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శిరిపురపు శివ, బూహ్యావరపు లక్ష్మీప్రతాప్, దొడ్డి తాతారావు, తాండవ రాయుడు, చకవ్వాల రాము, కొమరవరపు రవి, సూరిబాబు, గూబ సురేష్ప, బండారు భరణి, రాజేష్, దొడ్డ ప్రభుదాస్, మద్దెల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని కార్యకర్తలు విజయవంతం చేయాలి

*పినపాక ప్రభాతవార్త:*

పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు ఆదేశాలతో ఏప్రిల్ 5 నుండి మొట్టమొదటి బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని గోపాలరావుపేట గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు ఆదేశాలతో మండలంలో మొట్ట మొదటిసారి బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కరకగూడెం మండలం రాళ్లవాగు వద్ద ఈనెల 5న నిర్వహించబోయే నేపథ్యంలో 12 గ్రామపంచాయతీల నుంచి ముఖ్య కార్యకర్తలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీకి 150 మంది చొప్పును కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఇ.బయ్యారం క్రాస్ రోడ్డు నుంచి రాళ్లవాగు వరకు కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ ఉంటుందని, ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా కోరారు. తోగూడెం ఎంపీటీసీ చింతపంటి సత్యం, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, పిఎసిఎస్ డైరెక్టర్ కటకం గణేష్, ఆత్మ కమిటీ చైర్మన్ పోనుగోటి భద్రయ్య, పార్టీ సీనియర్ నాయకులు కోలేటి భవానిశంకర్, పాల్గొన్నారు.

# మధిర గడ్డపై గులాబీ జెండా ఎగరాలి

**రాబోయే కురుక్షేత్రాయుద్దానికి సిద్ధం కండి...**

*చింతకాని, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :*





రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మధిర గడ్డపై గులాభీ జెండా ఎగరవేయాలని టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు సోమవారం పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల కురుక్షేత్రంలో జరిగే యుద్దానికి ప్రతి ఒక్క కార్యకర్త సిద్ధం కావాలన్నారు. మండల పరిధిలోని కోదుమూరు జ్యోతి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన చింతకాని మండల 13గ్రామాల ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. తాతా మధు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి అనేక సంక్షేమ నిరుపేదల పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళేందుకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక చొరవ చూపాలన్నారు. జిల్లాలో లిక్కర్ వ్యాపారం చేసుకుంటూ డబ్బు ఉందని అహాంకారంతో ఏజెండా లేని అజెండా బీఆర్ఎస్‌ని ఓడించడమే లక్ష్యమని చేతగాని దద్దమ్మను గ్రామాల్లో తిరగనియొద్దని ఆయన తెలిపారు.

***– కూట్లో రాయి తీయలేనోడు ఏట్లో రాయి తీస్తాడంట... లింగాల***

మధిర శాసన సభ్యుడుగా గెలిచి 5సంవత్సరాలు గడుస్తున్న గాని ఈ నియోజకవర్గ ప్రజల సమస్యలపై స్పందించని, పట్టించుకోని మల్లు భట్టి విక్రమార్కుని ఇంటికి పంపించాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు తెలిపారు. "కూట్లో రాయి తీయ లేనోడు... ఏట్లో రాయి ఏలా తీస్తాడో"" భట్టి విక్ర మార్క చెప్పాలన్నారు. కనీసం ఈ నియోక వర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించలేని వ్యక్తి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయటం విడ్డూరం ఉందన్నారు. నియోజకవర్గంలోనే పనికిరాని వ్యక్తి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయటం ఎందుకని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలోనే కాంగ్రెష్ పార్టీకి పక్షవాతం అనే వ్యాధి సోకిందని, అది ఇప్పట్లో కోలుకునే పరిస్దితి లేదని ఆయన జోష్యం చెప్పారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోనే గ్రామాలు అభివృద్ధి జరుగుతుందని కేసీఆర్ పాలనలో ప్రభుత్వం సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరుతున్నాయన్నారు.

***– ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్ళాలి.... సుభాష్‌రెడ్డి***

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ శేరీ సుభాష్‌రెడ్డి సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ టీఆర్ఎస్ పార్టీదే ఆధికారం అని ఆయన అన్నారు. యావత్ దేశం మొత్తం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి అనేక పథకాలు దేశ చరిత్రలో ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. చింతకాని మండల అభివృద్ధి కోసం టీఆర్ఎస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందన్నారు. మండల వ్యాప్తంగా దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వాన్నిదే అన్నారు. రానున్న ఎన్నికల్లో మధిర గడ్డపై గులాభీ జెండా ఎగరవేయాలంటే కార్యకర్తలు యుద్ధ సైనికుల్లా పనిచేయాలని స్పష్టం చేశారు. కొదుమూరులో పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బొమ్మెర రామ్మూర్తి ఆ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, జడ్పీటీసీ సభ్యులు తిరుపతి కిషోర్, ఎంపీపీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, నాయకులు బొడ్డు వెంకట రామారావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, కన్నెబోయిన కుటుంబరావు, పొనుగోటి రత్నాకర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ ముఖ్య బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా ఆర్వోబి బ్రిడ్జి ఖానాలు కబ్జా

## - చోద్యం చూస్తున్న అదికారులు-పట్టించుకోని ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు

*బోనకల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :*



అది మండల కేంద్రం నడిబొడ్డు... ఎటువంటి జంకు బొంకు లేకుండా మమ్మల్ని ఎవరేమి చేయలేరని అహంకారంతో రైల్వే ఓవర్ బ్రిడ్జి కానాల కింద స్దలాలపై కన్నేసి కబ్జా చేశారు. నిత్యం అధికారులు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు హడావుడిగా నిత్య కార్యకలాపాలు సాగించే మార్గంలో దూకుడు తనంతో కబ్జాకు పాల్పడుతూ మీసం మేలేసారు. రైల్వే గేటుపై గత 2011లో రూ. 26కోట్ల నిధులతో పోవర్ బ్రిడ్జి నిర్మించారు. బ్రిడ్జి కింద ఉన్న ఖానాలలో పేదలు చిరువ్యాపారులు పొట్టకూటి కోసం దుకాణాలు పెట్టుకోగా కొందరు కబ్జాదారులు అప్పట్లో ఒక్కొక్కరు 5 నుంచి 10 షాపులు ఆక్రమించుకొని అద్దెలకు ఇచ్చేవారు. అప్పట్లో కూడా ఏ రాజకీయ నాయకుడు గానీ, ప్రజా ప్రతినిధి గాని పట్టించుకోవడంతో ఒక దశాబ్దం పాటు చిరు వ్యాపారులు పొట్టపోసుకోవటంతో పాటు కబ్జాదారులు కూడా భాగానే లాభపడ్డారు. కానీ కాలం ఎప్పుడూ ఒకేలా సాగదు... కదా. జిల్లా కలెక్టర్ విపి గైతమ్ జిల్లాలో అడుగు పెట్టడంతో ఆక్రమణదారుల వెన్నులో వణుకు పుట్టింది. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ స్దలాల్లో ఆక్రమించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన వారిపై చర్యలు తీసుకునేలా పకడ్బందీ ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగానే 10నెలల క్రితం బోనకల్ పర్యటించిన క్రమంలో జిల్లా కెలక్టర్ ఆక్రమణదారులు రోడ్డుపైకి రావడంతో ట్రాఫిక్‌కు అంతరాయం సాక్షాత్తు చూసి చర్యలు తీసుకునేందుకు ఆదేశించారు. కబ్జాదారులు పలు ప్రయత్నాలు చేసిన ఎవ్వరి ఒత్తిళ్ళకు కలెక్టర్ లొంగక పోవడంతో పాటు ఉక్కుపాదంతో ఆక్రమణ తొలగించేలా చేశారు. దీంతో ఆర్వోబి కింద ఖానాలలో ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులను చేయించారు. కానీ ఇటీవల ఒక కానాలో ఆటో డ్రైవర్లు తమ ఆటోలు నిలుపుకునేందుకు ఫెన్సింగ్ వేసి స్దలాన్ని ఆపుకున్నారు. మరొక కానాలో కొందరు ఆక్రమణలకు పాల్పడ్డారు. బహిర్గత ప్రదేశంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తిరిగే చోటులో పెన్సింగ్ వేసిన ఎవ్వరు నోరు మెదకపోవటం పలు విమర్శలకు తావిస్తుంది. ట్రాఫిక్‌కు అంతరాయం లేకండుడా చూడటంతో కష్టమైన చిరు వ్యాపారులు దూరప్రాంతాలకు వెళ్ళి బతుకు జీవనం సాగిస్తుంటే కబ్జాకోరులు మాత్రం దర్జాగా మరలా కానాలను ఆక్రమించటం దారుణమని వెంటనే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ట్రైన్‌కిందపడి ఆత్మహత్యకు యత్నించిన మహిళను కాపాడిన పోలీసులు

*మధిర,ఏప్రిల్3ప్రభాతవార్త*



కుటుంబ సమస్యలతో మానసికంగా న్యూనతకు గురైన ఓ వివాహిత మహిళ మధిరలో రైల్వేస్టేషన్ సమీపంలో ఆదివారం రాత్రి ఆత్మహత్య యత్నానికి చేస్తున్న యత్నాన్ని నిలువరించి పోలీసులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఈసంఘటనక వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మంపట్టణం రోటరీనగర్‌కు చెందిన ఓ వివాహిత కామసాని కావ్య(28) కుటుంబ కలహాలతో విసిగిపోయి తనపిల్లలతో పాటు మధిరకు చేరుకుంది. రాత్రి చీకటిపడిన తరువాత రైలుకిందపడి ఆత్మహత్యకు యోచిస్తున్న తరుణంలో ఆమె కుమారుడు 100కు డయల్ చేయడంతో మధిర పట్టణ పిఎస్‌కు చెందిన కానిస్టేబుల్‌శివ, జిఆర్‌పి పోలీస్‌స్టేషన్ హెచ్‌సి వేణుగోపాల్‌రెడ్డి సహాయంతో హుటాహుటీన సదరు మహిళవద్దకు చేరుకుని స్టేషన్‌కు తరలించారు. మనోవేదనతో ఉన్న ఆమెకు కౌన్సిలింగ్‌ను ఇచ్చిన వీరు పిల్లలను, తల్లిని మధిరలోని ఆదరణ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నిప్పి హరిణికి అప్పగించారు. సోమవారం ఉదయం వారిని వారి బంధువులకు కుటుంబసభ్యులకు సమాచారం అందించి వారితో పంపించారు.




## రూ. 2లక్షల చెక్కు లబ్దిదారునికి అందజేత



*బోనకల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :*

మండలం ఆళ్ళపాడు, గోవిందపురం గ్రామంలో షేక్ నాగులమీరా ఇటీవల కరెంటు షాక్ ప్రమాదంతో మరణించడం వారికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో వారిఇక పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రూ. 2లక్షల చెక్కును వారి సతీమణి (నామిని) షేక్ సహినకి మండల, స్దానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నేరుగా వారి ఇంటికి వెళ్ళి లబ్దిదారునికి, వారి కుమార్తెలకు చెక్ అందజేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పార్టీ సభ్యత్వం కలిగినటువంటి ఏ నాయకునికి, కార్యకర్తకు కష్టం వచ్చినా పార్టీ అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో పార్టీ సభ్యత్వం కలిగిన నాయకునికి ఇన్సూరెన్స్ చెల్లించి మనకి అండగా ఉంటున్న చంద్రశేఖరరావుకి మనమందరం అండగా ఉండాలన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ఎల్లవేళల పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బంధం శ్రీనివాసరావు, చావా హన్మంతరావు, ఫారా ప్రసాద్, వేల్పుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గండమాల చుక్కరావు, హాజరైనారు.

## ఇసుక మాఫీయాను అరికట్టాలి

### జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య



*బోనకల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :*

ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా నుండి తెలంగాణకి ప్రతిరోజుప వందల సంఖ్యలో లారీలతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని సోమవారం తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో తెలుగుదేశం నాయకులతో కలిసి ధర్నా నిర్వహజంచారు. గ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ.... తెలుగుదేశం ప్రభుత్వంలో పేదలకు ఉచితంగా ఇసుకను అందిస్తే నేడు రాష్ట్ర ప్రరభుత్వం పేదలకు అందవల్సిన ఇసుకను ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటున్నారని, ఈ ఇసుక మాఫీయాలో స్దానిక ఎమ్మెల్యే తో పాటు అధికారులు అండదండలు పుష్కలంగా ఉన్నాయన్నారు. వెంటనే ఇసుక అక్రమ రవాణాను అరికటాద్టలని కోరారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల అధ్యక్షుడు వడ్డమూడి రాంబాబు, జగ్గయ్యపేట నగర అద్యక్షులు మేక వెంకటేశ్వర్లు, బోనకల్ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, తెలుగుదేశం నాయకులు చిట్టురి రమేష్, నెల్లూరు శ్రీను, పెద్ది రామారావు, కనకాల నారాయణ, దొడ్డ గోపాలరావు, మైనేని రవికుమార్, చితిరాల వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటిపన్ను చెల్లింపునకు 5శాతం రాయితీ

*మధిర,ఏప్రిల్3ప్రభాతవార్త*



ఎర్లీబర్డ్' ఆఫర్ కింద ఈనెల 30లోగా ఇంటిపన్ను బకాయిలను చెల్లింపులు చేసే గృహవినియోగదారులకు 5శాతం రాయితీని కల్పిస్తు న్నామని, ఈ అవకాశాన్ని మధిర మున్సిపాలిటీలోని వారు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ అంబటిరమాదేవి కోరారు. ఈ ఆఫర్ కింద పూర్తి పన్నులను చెల్లింపు చేసిన వారికి మాత్రమే రాయితీ వర్తిస్తుందన్నారు. ఇంటిపన్నులు, పంపుబిల్లులు,ట్రేడ్‌లైసెన్స్‌లు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని ఆమె కోరారు.




## పేకాట స్థావరాలపై ఎస్సై దాడి

**- 15 వేల నగదు స్వాధీనం**

**- 14 మందిపై కేసు నమోదు**

*చంద్రుగొండ, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ మండలంలోని రావికంపాడు గ్రామానికి చెందిన పలువురు మిర్చి తోటలలో రాత్రి వేళలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం తెలుసుకున్న ఎస్సై విజయలక్ష్మీ తన సిబ్బందితో అర్ధరాత్రి మెరుపుదాడి చేసి 9 మందిని అదుపులోకి తీసుకోగా మరో ఐదుగురు పరారయ్యారు. పేకలతో పాటు రూ.15 వేల నగదు స్వాధీనం పర్చుకున్నామని సోమవారం ఎస్సై విజయలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రుగొండ మండలంలో కొందరు జూలూరుపాడు మండలం నుంచి మరికొందరు ఈ దాడిలో పట్టుబడినట్లు చెప్పారు. 14 మందిపై కేసు నమోదు చేశామని వివరించారు.

## గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

*జూలూరుపాడు, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:*



మండలంలోని వెంగన్నపాలెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం ప్రధాన రహదారి పక్కన చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు, ప్రయాణీకుల సౌకర్యార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ సావిత్రి పేర్కొన్నారు. కార్యదర్శి అనంతకుమార్, వినోద్, వర్కర్లు రాము, గురవమ్మ, సునీతలు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా జనరిక్ మందులపై అవగాహన కల్పించండి

*పాల్వంచ, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:*

జనరిక్ మందులపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పించాలని సోమవారం డ్రగ్ ఇన్స్పెక్టర్ సంపత్‌కుమార్‌ని కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేసిన అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత సర్పంచ్ గద్దల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాన్యులకు తక్కువ ధరలకే వివిధ మందులను అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జనరిక్ మందుల దుకాణాలను నెలకొల్పిందని అన్నారు. జనరిక్ మందుల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు జనరిక్ మందులపై అవగాహన కల్పించడంలో విఫ్లవమైందని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సామాన్య ప్రజలకు జనరిక్ మందులపై అవగాహన కల్పించాలని కోరారు.



# ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**- విజ్ఞప్తులు స్వీకరించిన కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:*

ప్రజావాణిలో సమస్య పరిష్కరించాలని ప్రజలు చేసిన ధరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అనుదీప్ ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని



వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి



వినతులు స్వీకరించారు. సమస్య పరిష్కారానికి ధరఖాస్తులను ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం నాగారం గ్రామానికి చెందిన కేసుపాక సావిత్రి తాను 2002 నుంచి 2008 వరకు అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేశానని, ఆ పోస్టు ఎస్టీకి కేటాయించినందున తనను ఉద్యోగంలో నుంచి తొలగించారని, 2009 రనుంచి 2020 వరకు విలేజ్ కో ఆర్డినేటర్‌గా పనిచేశానని, ఆ ఉద్యోగం ఆగిపోవడం వల్ల భర్త లేని తనకు పిల్లల పోషణ భారంగా మారిందని, తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు.,

అన్నపురెడ్డిపల్లి మండలం గుంపెన గ్రామానికి చెందిన విట్టా సుధారాణి తన తండ్రి ఇంటి పక్కనున్న 10 కుంటల భూమిలో జామాయిల్ వేశామని, కొంత భాగంలో పూర్తిగా నిర్మించుకోవడం కోసం స్థలం బాగు చేస్తుంటే ఈ భూమిలోకి రావొద్దని పంచాయతీ అధికారులు అడ్డుకుంటున్నారని, తనకు న్యాయం చేయాలని కోరారు. దీంతో పాటు పలు విజ్ఞప్తులు స్వీకరించి వాటిని అధికారులకు పంపించారు.



## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

**- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**- ఎండల తీవ్రత దృష్ట్యా పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు**

*చంద్రుగొండ, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ మండలంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. చంద్రుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ హైస్కూల్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 262 మంది విద్యార్థులకు గాను అందరూ హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి సౌకర్యం, ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 144 సెక్షన్ అమలు చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసి పరీక్షల నిర్వహనను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు.

## కొప్పుల కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే తాటి పరామర్శ

*ములకలపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల రాంబాబు తండ్రి కొప్పుల సత్యం దశదినకర్మలో మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు చేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వగ్గెల పూజ, పేటేటి నర్సింహారావు, తాండ్ర బుచ్చిబాబు, దంజు నాయక్, భీముడు, గాదెగోని బాబు, వాడే శేషగిరి, జగదీష్, మరీదు నాగు, సోయం చిన్నారి పాలకుర్తి రవి, పెనుబల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**కొప్పుల రాంబాబు దశదినకర్మలో వగ్గెల పూజ :** మండల పరిధిలోని నర్సాపురం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పుల రాంబాబు తండ్రి కొప్పుల సత్యం దశదినకర్మకు టీపీసీసీ సభ్యురాలు వగ్గెలపూజ సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజ సత్యం చిత్రపటానికి పూలమాల వేసి కుటుంసభ్యులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పేటేటి నర్సింహారావు, చెన్నకేశవ, బూసి పాండురంగారావు, భీముడు, వెంకటేష్, బండారు మహేష్, వాడే శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



## ములకలపల్లిలో పొంగులేటి క్యాంపు కార్యాలయం ప్రారంభం

**-శివాలయంలో పొంగులేటి, జారె ప్రత్యేక పూజలు**

*ములకలపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన ములకలపల్లిలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పొంగులేటి క్యాంపు కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలేదని, అన్నీ మాటల గారడీయే తప్ప చేతల్లో శూన్యమన్నారు. అనంతరం ములకలపల్లిలోని శ్రీఉమా పృద్వీ రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా జరుగుతున్న ప్రత్యేక పూజల్లో జారె



ఆదినారాయణతో కలిసి ఆయన ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు ప్రత్యేకంగా ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ పరమశివుని దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఎంపీపీ మట్ల నాగమణి, మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షుడు నాగళ్ల వెంకటేశ్వరరావు, కమలాపురం సర్పంచ్ గొల్ల పెంటయ్య, శీనన్న అభిమానులు, మండల నాయకులు పాల్గొన్నారు.



# కనీవినీ ఎరుగని అభివృద్ధి చేశాం - ఆశీర్వదించండి

**- మళ్లీ ఎన్నికలకు రెడీ... నాకు మాత్రమే పోటీ చేసే హక్కు అర్హత ఉంది**

**- రామవరంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం**

**- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



*కొత్తగూడెం మున్సిపాలిటీ, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:*

కనీవినీ ఎరుగని అభివృద్ధి చేశానని, ప్రజలు తనను ఆశీర్వదించాలని, మళ్లీ ఎన్నికలకు రెడీ అని, ఎంతో అభివృద్ధి చేసిన తనకు మాత్రమే మరలా పోటీ చేసే హక్కు, అర్హత ఉన్నాయని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం పాత పోస్టాఫీస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు రాగానే కొంతమంది పగటి వేషగాళ్లు వస్తుంటారు.. పోతుంటారని, ఎన్నికలు కాగానే మాయమవుతుంటారని, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరెన్ని జిమ్మిక్కులు, కుతంత్రాలు పన్నినా వెనక్కి తగ్గేదే లేదన్నారు. వెనకడుగు వేసేది లేదన్నారు. పనిచేసే వాడికే పట్టం కట్టే సంప్రదాయం కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలదని, కేసీఆర్, కేటీఆర్ అండదండలు నాకు పుష్కలంగా ఉన్నాయని, అనేక సర్వే రిపోర్టుల్లో నంబర్ వన్‌లో నేనే ఉన్నానని, నేను అడగంగానే మొన్న రూ.200 కోట్లు నిధులు ఇచ్చారన్నారు. కొత్తగూడెం ఎల్లలు తెలియని వాళ్లు, కొత్తగూడెం అభివృద్ధిలో ఏ పాత్ర లేనివారు, ఎగిరెగిరు పడి పిల్లి గంతులు వేస్తున్నారని, భంగపడక తప్పదని హితవు పలికారు. చైర్‌పర్సన్, మహిళా కౌన్సిలర్లు బతుకమ్మలు ఆడారు. అనంతరం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును, ఆయన తనయుడు రాఘవేందర్‌రావులను గజమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, నాయకులు కాసుల వెంకట్, ఎంఏ రజాక్, కాపు కృష్ణ, అన్వర్‌పాషా, వజ్జా రాజు, కౌన్సిలర్లు మోరె రూప, కూరపాటి విజయలక్ష్మి, కోలాపురి ధర్మరాజు, పల్లపు లక్ష్మణ్, వేముల ప్రసాద్, అంబుల వేణు, బండి నరసింహా, మాదా సత్యవతి, కో ఆప్షన్ మెంబర్ దుంపల అనురాధ, ఎంపీటీసీ భూక్యా రుక్మిణి, సంకుబాపన అనుదీప్, పరంజ్యోతిరావు, లక్కినేని సత్యనారాయణ, పోసాని రాధాకృష్ణ, అడపాల పార్వతి, మోరె భాస్కర్, ఎండీ గౌస్, బాలాజీ నాయక్, అరుణ్, మజీద్, రాజుగౌడ్, హుస్సేన్, పితాని సత్యనారాయణ, మోరె రమేష్, దొమ్మేటి నాగేశ్వరరావు, అశోక్, కొయ్యడ శ్రీను, రాజేందర్, సురేందర్, సూరిబాబు, డాబా నాగేశ్వరరావు, కూరపాటి సుధాకర్, లచ్చిరాం, భూక్యా శ్రీను, పురుషోత్తం, రెడ్డి బ్రదర్స్, ఉమర్, రాసపల్లి రాజప్రసాద్, బుచ్చయ్య, మాదా శ్రీరాములు, చెల్లా భాస్కర్, మధుసూధన్‌రావు, విజయ, వాణిరెడినడ, చల్లా శకుంతల, గాయత్రి, మునీలా, నక్కా సృజన, నాగమణి, కర్రి అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై జీఎంతో చర్చించిన రజాక్

*కొత్తగూడెం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్‌ను ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కలిసి సమస్యలపై చరినచంచారు. జేవీఆర్‌వోసీ, జీకేవోసీ ఉద్యోగుల మ్యాన్‌పవర్ పంంఎచాలని అన్నారు. అదే విధంగా గతంలో ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ సంబంధించి రీప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. గ్రౌండ్ విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరారు. జీఎం సానకూలంగా స్పందించారని రజాక్ చెప్పారు.



## తెలంగాణ తొలి అమరుడు కొమరయ్య జయంతి

*జూలూరుపాడు, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆనాటి నిజం రాజులు పరిపాలిస్తున్న తెలంగాణ రాష్ట్రంలో భూమి కోసం, భుక్తికోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ పోరాటంలో అతి చిన్న వయసులోనే నిజాం రాజులపై తిరుగుబాటు తెచ్చి ప్రజల్లో చైతన్యం తెచ్చిన యోధుడు కొమరయ్య అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో అందరూ ఉద్యమించాలని అన్నారు. బొల్లి లక్ష్మయ్య, వెంకటి, గార్లపాటి పవన్ కుమార్, రవి, పృద్వీరాజ్, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**- మండలంలో నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**

**- మొత్తం 876 విద్యార్థులు హాజరు - ఒకరు గైర్హాజరు**

*చుంచుపల్లి, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:*

మండలంలోని గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న నాలుగు పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రాల్లో మొత్తం 876 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, ఒకరు గైర్హాజరయ్యారు. ఈ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం గురికాకుండా పరీక్షా కేంద్రాల వద్ద ప్రధాన గేట్లకు హాల్ టికెట్ నంబర్‌తో కూడిన షీట్‌ను అంటించగా ఆ షీట్ మీద ఉన్న హాల్ టిక్కెట్ నంబర్ ద్వారా విద్యార్థులు సునాయాసంగా పరీక్షా కేంద్రంలోకి నేరుగా చేరుకునేందుకు ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఎటువంటి అస్వస్థతకు గురైనా పరీక్షా కేంద్రం ఆవరణలోనే వైద్య సదుపాయం ఏర్పాటు చేశారు. పరీక్షా గదుల్లో విద్యార్థులు మాస్ కాపీయింగ్ చేయకుండా ప్రత్యేక నిఘా నేత్రాలనుకూడా ఏర్పాటు చేశారు. జీహెచ్ఎస్ బాబూక్యాంప్ పాఠశాలలో కొన్ని అనివార్య కారణల వల్ల కరెంట్ లేక విద్యార్థులు అవస్థలు పడినట్లు సమాచారం.




**- ఎంఈవో జుంకీలాల్ వివరణ :** మండలంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని విద్యార్థులు ఎటువంటి అసౌకర్యం గురికాకుండా తగు చర్యలు తీసుకున్నామని అన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. పరీక్షలు అయిన వెంటనే ఆయా కేంద్రాల నుంచి పరీక్షా పత్రాలను భద్రపర్చి వాటిని భద్రపరిచే కేంద్రాలకు పటిష్ట బందోబస్తు నడుమ తరలించామన్నారు.




## కరాటేలో ప్రణీతకు గోల్డ్, సిల్వర్ మెడల్స్

*పాల్వంచ టౌన్, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల కోల్ ప్లాంట్‌లో ఆర్టిజన్‌గా విధులు నిర్వహిస్తున్న ధరంసోత్ శివాజీ కుమార్తె ధరంసోత్ ప్రణీత ఇటీవల గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌సిప్‌లో అత్యంత ప్రతిభ కనపర్చింది. స్పేరింగ్‌లో సిల్వర్ మెడల్, కటాస్‌లో గోల్డ్ మెడల్ సాధించింద.ఇ ఈ సందర్భంగా సీఈ ప్రభాకర్‌రావును చిన్నారిని అభినందించారు. అదే విధంగా తల్లిదండ్రులను కూడా అభినందించారు. చిన్నారి భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ముస్లీం స్మశానవాటికలో పందులను నిర్మూలించాలి

*కొత్తగూడెం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:*



పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కిన్నెరసాని రోడ్‌లో ఉన్న ముస్లీం శ్మశాన వాటికలో పందులను నిర్మూలించాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్‌ను కోరారు. ముస్లీంలు స్మశాన వాటికను పవిత్రంగా భావిస్తారని, ఈ పవిత్ర స్థలంలో పందుల పెంపకం దారులు పందులను పెంచుతున్నారని, దీని కారణంగా ముస్లీంల మనోబావాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 23న రంజాన్ పండుగ సందర్భంగా సమాధులపై పుష్పగుచ్చాలు ఉంచి ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని పందులను నివారించాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి మున్సిపల్ కమిషనర్‌కు తగు చరనయల నిమిత్తం సూచించారు.

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం

*జూలూరుపాడు, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:*

పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం జూలూరుపాడులో ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సెయింట్ ఆంటోనీస్ పాఠశాలలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 358 మంది విద్యార్థులు పరీలకు హాజరుకావాల్సి ఉండగా ఒక్క విద్యార్థి గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను ఎంఈవో వెంకట్ సందర్శించారు.



# సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా రూ. 32,830 కోట్ల టర్నోవర్

**- గత ఏడాదిపై 23 శాతం వృద్ధి**

**- సింగరేణి సీఎండీ శ్రీధర్‌వ వెల్లడి**



కొత్తగూడెం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త: సింగరేణి సంస్థ 2022-23 ఆర్థిక సంవత్సరంలో తన చరిత్రలోనే అత్యధికంగా రూ.32,830 కోట్ల టర్నోవర్ సాధించి రికార్డు సృష్టించింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో సాధించిన 26,619 కోట్ల టర్నోవర్‌పై 23 శాతం వృద్ధిని నమోదు చేయడం విశేషం. తెలంగాణ ఏర్పాటుకు ముందు సింగరేణి సాధించిన రూ.12 వేల కోట్ల టర్నోవర్‌తో పోల్చితే 173 శాతం అధికం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణి సాధించిన ప్రగతికి ఇది నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ వివరాలను సీఎండీ శ్రీధర్ సోమవారం పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులకు, అధికారులకు, కార్మిక సంఘాలకు తన అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు 50 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మాత్రమే ఉండగా, సీఎం కేసీఆర్, సీఎండీ శ్రీధర్ సారథ్యంలో 10 కొత్తగ గనులు ప్రారంభించుకోవడంతో పాటు సింగరేణి థర్మల్, సోలార్ విద్యుత్ రంగాల్లో కూడా ప్రవేశించడంతో ఈ అభివృద్ధి సాధ్యమైందన్నారు. ప్రతీ ఏడాది ఉత్పత్తి లక్ష్యాలను పెంచుకుంటూ వాటిని సాధించడమే కాక చక్కటి వ్యాపార వ్యూహంతో బొగ్గు అమ్మకాలను 8 రాష్ట్రాలకు విస్తరించడంతో టర్నోవర్ గణనీయంగా పెరిగిందని అన్నారు. గత ఎనిమిదేళ్ళ కాలంలో దేశంలో ఇంత భారీ టర్నోవర్ వృద్ధిని సాధించిన సంస్థ సింగరేణి కావడం విశేషం. బొగ్గు అమ్మకాల్లో 25 శాతం, విద్యుత్ అమ్మకాల్లో 13 శాతం వృద్ధి సింగరేణి సంస్థ సాధించిందని చెప్పారు. రానున్న మూడేళ్లలో 50 వేల కోట్ల టర్నోవర్‌ను సాధించి తీరుతామని, 80 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని సింగరేణి చేరుకోనుందని అన్నారు. మరో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణం పూర్తై ఉతనపతినత కూడా ప్రారంభిస్తుందని, 2026-27 ఆర్థిక సంవత్సరంలో 50 వేల కోట్ల టర్నోవర్ మైలురాయిని దాటుతామన్నారు.

# ఇంత నిర్లక్ష్యమా.. తప్పిన పెను ప్రమాదం

**- ట్యాంకు పైనుంచి పెళ్ల కిందకు పడి తెగిన 11కేవీ తీగెలు**

**- విద్యుత్ సరఫరాకు అంతరాయం**

**- కరెంట్ లేక పరీక్షా కేంద్రంలో విద్యార్థుల ఇబ్బందులు**

**- అధికారులపై కలెక్టర్ సీరియస్**

**- స్పందించిన విద్యుత్, పోలీస్‌శాఖ**







చుంచుపల్లి, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త: సుమారు 60 ఏళ్ల క్రితం... బాబు క్యాంప్‌లో సింగరేణి కార్మికులు, మంచినీటి సౌకర్యం కోసం ఏరానపరటు చేసిన రెండు వాటర్ ట్యాంకులు... శిథిలావస్థ దశకు చేరుకోగా ఆ ట్యాంకులను కూల్చివేసేందుకు సింగరేణి ద్వారా కాంట్రాక్టర్ లక్ష్మయ్య ఆ పనిని దక్కించుకున్నాడు. మండలంలోని బాబూక్యాంప్ పంచాయతీ పరిధిలో ఉన్న ఆ ట్యాంకులను గత రెండు రోజులు తొలగిస్తున్న క్రమంలో సోమవారం ట్యాంకుపై నుంచి పెద్ద పెళ్ల 11కేవీ తీగెలపై పడటంతో ఒక్కసారిగా పెద్దశబ్దం వచ్చింది. దీంతో తీగెలు తెగిపోయాయి. దీంతో స్థానికులు భయాందోళన చెందారు. ఒక్కసారిగా ఏం జరిగిందో ఏమో తెలియని ఆందోళనలో పడ్డారు. అదృష్టవశాత్తు అరగంట ముందు అదే మార్గంలో జీహెచ్ఎస్ పరీక్షా కేంద్రానికి, వందల మంది విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, ఉద్యోగస్తులు వెళ్లారని, ప్రమాదం జరిగిన సమయంలో ఆమార్గంలో ఎవరూ వెళ్లకపోవడం, అక్కడ లేకపోవడం పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఆ సంఘటనతో ఆ ప్రాంత వాసులకు కరెంట్ అంతరాయం ఏరపడింది. ముఖ్యంగా బాబూక్యాంప్ హైస్కూల్‌లో పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులు కరెంట్ లేకపోవడంతో అవస్థ పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ అనుదీప్ అధికారుల తీరుపై సీరియస్ అయ్యారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్‌పై, అటువైపు కన్నెత్తినత చూడని సంబంధించిన సింగరేణి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రజలు కోరుకుంటున్నారు. జరిగిన సంఘటనపై పోలీసులు, విద్యుత్ అధికారులు వెంటనే స్పందించారు. సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సదరు కాంట్రాక్టర్‌ని ఏ సేఫ్టీ లేకుండా ఈ విధంగా పనిచేయడం ఏంటని సీరియస్‌గా మందలించారు. విద్యుత్‌శాఖ వారు యుద్ధ ప్రాతిపదికన చుంచుపల్లి సబ్ స్టేషన్ ద్వారా జీహెచ్ఎస్ పరీక్షా కేంద్రానికి కరెంట్ సప్లై చేయడం జరిగింది. అయినప్పటికీ రెండు గంటల వరకు ఆ పరీక్షా కేంద్రంలో కరెంట్ లేక ఉక్కపోతతో, కిటికీల ద్వారా వచ్చే వెలుగులో ఇబ్బందులు పడుతూ పదవ తరగతి పరీక్ష రాయడం జరిగింది.

# ప్రారంభమైన 'పది' పరీక్షలు

**- 72,480 మంది హాజరు... 60 మంది గైర్హాజరు**

**- గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు**

**- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డీఈవో, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు**





కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త: జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొత్తం 12,540 మంది రెగ్యులర్ విద్యార్థులు, 175 మంది ప్రైవేట్ విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, రెగ్యులర్ విద్యార్థులు 12,480 మంది హాజరయ్యారు. 60 మంది గైర్హాజరయ్యారు. ప్రైవేట్ విద్యార్థులు 149 మంది హాజరుకాగా, 26 మంది గైర్హాజరయ్యారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష సమయం ఉండటంతో గంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. పరీక్షా కేంద్రాలకు వంద మీటర్ల దూరం వరకు జిరాక్సు సెంటర్లు, నెట్ సెంటర్లు మూసివేయించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఆలస్యం కాకుండా, పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు.

**- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డీఈవో :** జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ సోమవారం పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. మొత్తం ఐదు కేంద్రాలను ఆయన తనిఖీ చేయగా, 5 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములు 25 కేంద్రాలను తనిఖీ చేశాయి. జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ సంచాలకు మాధవరావు 3 కేంద్రాలను పరిశీలించారు. పరీక్షా నిర్వహణ, ఏర్పాట్లు సంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని అధికారులు తెలిపారు.

## దొడ్డి కొమరయ్య మార్గం నేటి తరాలకు ఆదర్శం

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**



కొత్తగూడెం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కొమరయ్య మార్గం, స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శం అని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. ఐడీవోసీ సమావేశ మందిరంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతిని నిర్వహించారు. కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దొడినడ కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తొచ్చేది పోరాట యోధుడు కొమరయ్యేనని అన్నారు. తెలంగాణ ప్రజల కోసం మహనీయులు చేసిన త్యాగాలు నేటి తరానికి తెలియజేసేందుకు ప్రభుత్వం ప్రభుత్వం ఆయన జయంతి, వర్థంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సురేందర్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా కేంద్రాల్లో పెద్ద ఎత్తున వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలి

**- కలెక్టర్ అనుదీప్ ఆదేశాలు**



కొత్తగూడెం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త: ఆరోగ్య మహిళా కేంద్రాల్లో పెద్ద ఎత్తున వైద్య పరీక్షలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో ఆరోగ్య మహిళా కేంద్రాల్లో వైద్య పరీక్షలు నిర్వహణ, పెండింగ్ సోషల్ ఆడిట్ పేరాలు, 2వ విడత గొర్రెల పంపిణీ, పంటనష్టం గణన, దళితబంధు యూనిట్లు నిర్వహణ, మన ఇసుక వాహనం తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరోగ్య మహిళా కేంద్రాల్లో మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహణకు మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలను పెద్ద ఎత్తున మొబలైజేషన్ చేయాలని చెప్పారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో ఎర్రగుంట, పర్ణశాల, పెనగడప, ఎంపీ బంజర, కొమరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళా కేంద్రాల పరిధిలోని మహిళలు ఆరోగ్యపరీక్షలు నిర్వహణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. మహిళలు పెద్ద ఎత్తున ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకునే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షలు పెంచాలని అన్నారు. ఉపాధిహామీ పథకంలో పెండింగ్ ఉన్న ఆడిట్ పేరాలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డీఆర్డీవోకు సూచించారు. జిల్లాలో 11060 మంది గొర్రెల యూనిట్లు పంపిణీ నమోదు కాగా,



మొదటి విడతలో 7511 మందికి యూనిట్లు పంపిణీ చేశామని, మిగిలిన 3549 మందికి రెండో విడతలో పంపిణీ చేపట్టాలని చెప్పారు. యూనిట్లు పంపిణీకి ఎంపికైన లబ్దిదారుల వాటాగా 25 శాతం చెల్లించాలని, మిగిలిన 75 శాతం ప్రభుత్వం సబ్సిడీ మంజూరు చేస్తుందని అన్నారు. అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించేందుకు జరుగుతున్న గణన ప్రక్రియను పర్యవేక్షణ చేయాలని వ్యవసాయ, ఉద్యాన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పంట నష్టంపై డేటా నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**- కలెక్టర్ వి.పి. గౌతమ్**

ఖమ్మం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: పంట నష్టంపై డేటా నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం సాయత్రం కలెక్టరేట్ వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సందర్శించి డేటా నమోదు ప్రక్రియను పరిశీలించారు. జిల్లాలో పంట నష్టం జరిగిన రైతుల వద్ద క్షేత్రస్థాయిలో సేకరించిన డేటాను అప్‌లోడ్ చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. రైతులు నష్టపోకుండా పంట నష్టం అంచనా వేయాలని, అప్‌లోడ్ చేసేటప్పుడు సరిచేసుకోవాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ ఎన్. మధుసూదన్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ విజయ నిర్మల, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## 41వ డివిజన్‌లో పోషణ్ పక్వాడ

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



నగరంలోని 41వ డివిజన్ సిక్వెల్ రోడ్డు నందు గల అంగన్‌వాడీ సెంటర్‌లో సోమవారం పోషణ్ పక్వాడ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ మాట్లాడుతూ.. పోషకాహార ప్రాధాన్యతలో చిరుధాన్యాలు చాలా అవసరమని, రోజువారీ ఆహారంలో పిల్లలకు చిరుధాన్యాలతో చేసిన పదార్థాలను అందించడం వలన వారు ఆరోగ్య వంతులుగా ఉంటారన్నారు. వాటి ప్రాముఖ్యతపై డివిజన్ మహిళలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ కోటేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, నాగమణి, జ్యోతి, ఆశావర్కర్ వెంకట నర్సమ్మ డివిజన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



దొడ్డి కొమురయ్య 96వ జయంతి ఉత్సవాలను పోలీస్‌శాఖ ఆధ్వర్య ంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమిషన రేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, అభినాష్ కుమార్‌లు పాల్గొని కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. తెలంగాణలో భూస్వామ్య పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్బీ ఏసీపీ వెంకటస్వామి, ఏవో అక్తరున్నీసా బేగం, ఆర్ఐ సాంబశివరావు, సిఐలు సాంబరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి 13వ స్టాటిస్టిక్స్ ఒలింపియాడ్‌లో హార్వెస్ట్‌కు ర్యాంకులు



ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: గణితశాస్త్రం, కంప్యూటర్ సైన్స్ విభాగాలకు సంబంధించి జాతీయస్థాయిలో అడ్వాన్స్‌డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేథమెటిక్స్, స్టాటిస్టిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్ వారు నిర్వహించే 13వ ఒలింపియాడ్ పరీక్షల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో 2వ ర్యాంక్‌తో పాటు పలు ర్యాంకులు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా జనవరి నెలలో సి.ఆర్. రావు ఏఐఎంఎస్‌సీఎస్ వారు సంబంధిత పరీక్ష నిర్వహించగా తమ విద్యార్థులు పాల్గొని పరీక్ష రాయడం జరిగిందని, ప్రకటించిన ఫలితాలలో తమ విద్యార్థి కిలారు హర్షిత్ జాతీయస్థాయి 2వ ర్యాంక్, కిలారు పన్విక్ 3వ ర్యాంక్ సాధించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా ఎమ్. శరత్‌చంద్ర 4వ ర్యాంక్, ఎం. శ్రీకర్‌రెడ్డి 6వ ర్యాంక్, టి. రేవంత్ కుమార్ 8వ ర్యాంక్, ఎస్. వెంకట కృష్ణ 9వ ర్యాంక్, సిహెచ్. ఉన్నికృష్ణ 9వ ర్యాంక్, పి. అన్విదారెడ్డి 10వ ర్యాంక్, వి. జగత్ 12వ ర్యాంక్, ఎన్. యశస్విని 14వ ర్యాంక్, ఆర్. నవదీప్ 14వ ర్యాంక్, కె.ధాత్రీజ 18వ ర్యాంక్, సిహెచ్. కృష్ణ మధు 18వ ర్యాంక్, ఎ. సుహాసిని 19వ ర్యాంక్ సాధించడం జరిగిందన్నారు. ప్రొఫెసర్ ఆర్. రావు, సి. భార్గవిరావు ఆధ్వర్యంలో అడ్వాన్స్‌డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేథమెటిక్స్, స్టాటిస్టిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్ వారు జూన్ 29న నిర్వహించే నేషనల్ స్టాటిస్టిక్స్‌డే నాడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్. పార్వతిరెడ్డిలు విద్యార్థులను అభినందించారు.

## రామయ్య సన్నిధిలో వైభవోపేతంగా ఊంజల్‌సేవ

భద్రాచలం, కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం శ్రీస్వామి వారికి ఊంజల్‌సేవ (ఉయ్యాల సేవ), సింహవాహన సేవలు కన్నులపండువగా నిర్వహించారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం 5వ రోజున జరిగే ఉయ్యాల సేవలో భాగంగా శ్రీస్వామి వారి, సీతమ్మవారి ఉత్సవవిగ్రహాలను అలంకరించి సింహవాహనంపై ఆశీనులు చేసి పూజా కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం ఉయ్యాలలో శ్రీస్వామివారిని, అమ్మవారిని వేంచేపు చేసి ఉయ్యాల సేవ కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సేవలను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారి తరువున కొంతమంది, సీతమ్మవారి తరువున కొంతమంది రెండు విభాగాలుగా ఉండిపోయి పూలబంతితో ఆడారు. శ్రీస్వామి వారి ఉయ్యాల సేవ ఉత్సవాన్ని అధిక సంఖ్యలో భక్తులు వీక్షించి తరించారు.

## పెట్రోల్ బంక్ నిర్వహణ ఏజెన్సీలో ఉన్న యువతకు ఇవ్వాలి

**-ఐటిడిఏ పీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేత**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్నబండిరేవు గ్రామంలో జీసీసీ సంస్థ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని చేపట్టింది. అట్టి బంక్ నిర్వహణను భద్రాచలంలోని ఏజెన్సీకి సంబంధం లేని వ్యక్తికి అంటగడుతున్నారని దుమ్ముగూడెం మండలంలోని ఎంతో మంది ఏజెన్సీలో నిరుద్యోగ యువత ఉండగా వేరొకరికి కట్టబెట్టడం ఏంటని ప్రశ్నిస్తూ పెసా కమిటీ కార్యదర్శి సరియం వీర్రాజు, వాగే రాజేశ్వరి, పొడియం వెంకటరమణ, తెల్లం హరికృష్ణలు సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలోని గిరిదర్బార్‌లో ఏపీవో దేవిడ్‌రాజ్‌కు ఒక వినతిపత్రం సమర్పించారు. చిన్న బండిరేవు గ్రామంలో జీసీసీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్‌ను స్థానిక ఆదివాసీలకే నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా ఏజెన్సీలో సంబంధం లేని ఒక వ్యక్తి తరుచూ పెట్రోల్ బంక్ వద్దకు వస్తూ పెట్రోల్ బంక్ తనదే ప్రచారం చేసుకుంటున్నాడని దీనిపై అధికారులు స్పందించి ఏజెన్సీలో ఉన్న నిరుద్యోగ యువతకు పెట్రోల్ బంక్ నిర్వహణ అప్పగించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.



## ప్రశాంతంగా కొనసాగుతున్న టెన్త్ పరీక్షలు

**- తొలిరోజు 55 మంది పరీక్షకు గైర్హాజరు**

ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం జిల్లావ్యాప్తంగా 16,873 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 55 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. 99.67 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. ఖమ్మంజిల్లా వ్యాప్తంగా తొలిరోజు ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు పేపర్ పరీక్షకు ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా కొనసాగింది. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖర శర్మ నేతృత్వంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. పరీక్షా సమయాని కంటే ముందే విద్యార్థులు ఆయా పరీక్షా సెంటర్లకు చేరుకున్నారు. మరికొందరు పరీక్ష ప్రారంభం అయ్యే సమయానికి పరీక్షా హాలుకి వచ్చారు. చిన్నపాటి చెదురుమదురు ఘటనలు మినహా పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు విజయవంతంగా ప్రారంభం అయ్యాయి. నేడు సెకండ్ లాంగ్వేజ్ పరీక్షలు కొనసాగనున్నాయి. 6వ తేదీన థర్డ్ లాంగ్వేజ్ ఇంగ్లీష్, 8వ తేదీన మ్యాథ్స్, 10న సైన్స్, పార్ట్-1, ఫిజికల్ సైన్స్, పార్ట్-2, బయోలాజికల్ సైన్స్, 11న సోషల్ స్టడీస్ పరీక్షలు జరగనున్నాయి.

## గర్భిణీలకు సీమంతం

**- చీరె..సారె...గాజులు పంచిన కార్పొరేటర్**

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషక అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం 21వ డివిజన్ చెరువు బజార్ పాకబండ బజార్‌లో జిల్లా మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ సంఘం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని అంగన్‌వాడీ సెంటర్ పరిధిలోని గర్భిణీలకు శ్రీమంతం జరిపారు. కార్పొరేటర్ ఆళ్ల నిరీషా అంజిరెడ్డి సొంత ఖర్చులతో గర్భిణీలకు చీరె, సారె, గాజులు పంపిణీ చేసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. వారి భవిష్యత్ తరాల ఆరోగ్యానికి, అభివృద్ధికి పోషణ అభియాన్ కార్యక్రమం దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ బిక్కసారి ప్రశాంతలక్ష్మి, సూపర్ వైజర్ సునీత, సీడీపీవో కవిత తదితరులు పాల్గొన్నారు.






# మణుగూరు ఏరియాకు కీర్తి ప్రతిష్టలు

**-టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 3:*

సమిష్టి కృషి ద్వారా సంస్థ నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు అధిగమించి మణుగూరు ఏరియా కీర్తి ప్రతిష్టలను కార్మిక వర్గంమరింతగా పెంచారని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన సోమవారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులుతో మాట్లాడారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంస్థ నిర్ధేశించిన లక్ష్యం 116 లక్షల టన్నులకు గాను 118.87 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించడంతోపాటు 122.66 లక్షల టన్నుల



బొగ్గును ట్రాన్స్‌పోర్ట్ చేయడం జరిగిందన్నారు. కోల్ ట్రాన్స్‌పోర్ట్ అత్యధికంగా చేసి మణుగూరు చరిత్రలోనే కొత్త రికార్డు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో అందరం సమిష్టిగా కృషి చేసి 2023-24 ఆర్థిక సంవత్సరం నిర్ధేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిద్దామన్నారు. ఈ శుభ సందర్భంగా సింగరేణి సంస్థ యాజమాన్యం ఏరియా ఉద్యోగులందరకి స్వీట్లు పంపిణీ చేయాలని ఆయన కోరారు.

## వెంకటాపురంలో 141బెటాలియన్ సివిక్ యాక్షన్

*అశ్వాపురం,ఏప్రిల్03,ప్రభాతవార్త.*



భద్రాచలంలోని 141సీఆర్‌పీఎఫ్ బెటాలియన్,పోలీస్‌శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం వెంకటాపురం,మామిళ్ళవాయి గ్రామాలలో సివిక్ యాక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపురంలో 32కుటుంబాలకు,మామిళ్ళవాయిలో 35 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రెండు ప్లేట్లు,రెండు గ్లాసులు,ఒక కడాయి, 20కిలోల రైస్‌టిన్‌లను అందజేశారు.వెంకటాపురంలోని 85మంది, మామిళ్ళ వాయిలోని 41మంది విద్యార్ధులకు,పంచాయతీ కార్మికులకు, 50మంది గ్రామస్తులకు ప్లేట్లు,గ్లాసులు అందజేశారు.అనంతరం యువతకు, విద్యార్ధులకు 12వాలీబాల్ కిట్లను,12ఫుట్ బాల్స్,12క్యారమ్స్,12చెస్ బోర్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ మడకం సాధు,బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్‌కుమార్, అశ్వాపురం సీఐ చెన్నూరి శ్రీనివాస్,ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ,ఎస్సైలు దేవన్న,కిషన్‌సింగ్,ఎఎస్సై సుహాగ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుని కటుంబానికి ఆర్ధికసాయం అందజేత

*అశ్వాపురం,ఏప్రిల్03,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని అమెర్దా గ్రామానికిచెందిన తోకల పవన్‌కళ్యాణ (24)అనారోగ్యంతో సోమవారం మృతిచెందగా బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు మృతదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతుని అంత్యక్రియలకు 7వేల రూపాయలు ఆర్ధికసాయం అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వెన్న అశోక్‌కుమార్, నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, చిలకా వెంకటరామయ్య,నేలపట్ల సత్యనారాయణరెడ్డి, యూత్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు లంకెల రమేష్ యాదవ్, నజీర్ షోను తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని మాపక భద్రతపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 3:*



భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం (బీటీపీఎస్) నందు సోమవారం భద్రత, విభాగం, అగ్ని మాపక భద్రత అవగాహన శిబిరం ఏర్పాటు చేసి ఉద్యోగులకు అవగాహన కల్పించారు. అత్యవసర కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టితోపాటు సీపీఆర్‌పై ప్రదర్శన, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఈ బిచ్చన్న, బీటీపీఎస్ ఇంజనీర్లు శ్రీనివాసరావు, రమేష్‌బాబు, ఆనంద్‌ప్రసాద్, శ్రీధర్, సింగరేణి రెస్క్యూ ఆపరేషన్ బృంధం ఇంచార్జి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయాలి

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్యచారి**

*మణుగూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 3:*



ఈ నెల 12 నుండి సీపీఐ ప్రజాపోరు యాత్ర ప్రారంభించనున్నట్లు, ఈ యాత్ర 15 మణుగూరుకు చేరుకుంటుందని పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, అనుబంధ కార్మిక సంఘాల నాయకులు హాజరై స్వాగతం పలికి విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి అన్నారు. ఆయన సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 14న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యాత్ర ప్రారంభమై 15 తేదీన మణుగూరుకు చేరుకుంటుందన్నారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ పీవీ కాలనీ మీదుగా అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుంటుందని అనంతరం రాష్ట్ర నాయకులు ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సరెడ్డిపుల్లారెడ్డి, నున్నాలక్ష్మీకుమారి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, సోందె కుటుంబరావు, సర్వర్, అక్కి నర్సింహారావు, తోట రమేష్, రామారావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

**-868 మంది విద్యార్థులకు గాను 866 మంది హాజరు**

**-ఇద్దరు గైర్హాజరు**

*మణుగూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 3:*



మణుగూరు మండల కేంద్రంలో పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 868 మంది విద్యార్థులు ఉండగా 866 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. మణుగూరు తహసీల్దార్ కె.నాగరాజుతోపాటు మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు పర్యవేక్షణలో సీఐ ముత్యం రమేష్, ఎస్సైలు పురుషోత్తం, రాజ్‌కుమార్‌లు పరీక్ష కేంద్రాలు సందర్శించి విద్యార్థులకు కల్పించిన ఏర్పాట్లు పరిశీలించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది.



## నిరుపేద విద్యార్థికి ల్యాప్‌ట్యాప్

*మణుగూరు రూరల్, ప్రభాతవార్త ఏప్రిల్ 3:*



లయన్స్ క్లబ్ ఆఫ్ లెజెండ్స్ మణుగూరు వారి ఆధ్వర్యంలో సోమవారం ఇంజనీరింగ్ చదువుతున్న ప్రతిభ గల నిరుపేద విద్యార్థినీ రాపర్తి మౌనికకు రూ.40 విలువ గల ల్యాప్‌ట్యాప్‌ను మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం డీఎస్పీ రాఘవేంద్రరావు మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థినీకి ల్యాప్‌ట్యాప్ అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ కుడితిపూడి వెంకటేశ్వరరావు, గంటా రమేష్, దుస్సా సమ్మయ్య, కందిమల్ల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## హక్కులు సాధించాం

**-మణుగూరు జడ్పీటీసీ పోశం, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి ప్రభాకర్**

*మణుగూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 3:*



మణుగూరు ఏరియాలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నేతృత్వంలో ఓబీ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల హక్కులు సాధించామని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి ప్రభాకర్‌రావు అన్నారు. మణుగూరు ఏరియా పీకేఓసీలో సోమవారం వారు దుర్గా కంపెనీ నందు కార్మికులతో గేట్ మీటింగ్ నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ అనుబంధ ఓబీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అనేక హక్కులు సాధించుకోవడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించుకోవడం జరిగిందన్నారు. ప్రతి కార్మికుడు అన్నదమ్ముల భావంతో విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కత్తి రాము, ముత్యం బాబు, అడపా అప్పారావు, రామకోటి, నగేష్‌నాయుడు, మధుబాబు, మహేష్, రామయ్య, సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరికలు :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని దుర్గా, మహాలక్ష్మి తదితర కంపెనీలో చేసే బ్లాస్టింగ్ సెక్షన్ కార్మికులు 100 మంది సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జడ్పీటీసీ పోశం నర్సింహారావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, అనుబంధ కార్మిక సంఘాల అధ్యక్షులు కత్తి రాము ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

## తాగునీటి సౌకర్యం కల్పించాలి : గడ్డం



*గుండాల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :*

పగిడిద్దరాజు గద్దెల వద్ద నూతనంగా నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ళకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఎన్‌డి నాయకులు గడ్డం లాయ్య అన్నారు. పలు డిమాండ్స్‌తో కూడిన మెమోరండాన్ని ఎంపివో హాజరత్‌వలీకి సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్షల రూపాయలను వెచ్చించి ఇళ్ళు నిర్మించి గృహావసరాలకు, త్రాగునీటి సౌకర్యంలేక ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ళలో నివసిస్తున్న ప్రజలు నీటికోసం సుదూర ప్రాతాల నుండి సేకరించాల్సి న పరిస్థితి ఇక్కడ నెలకొందని అన్నారు. వెంటనే ప్రభుత్వం, అధికార యంత్రాంగం స్పందించి కాలనీవాసులకు నీటిసౌకర్యం కల్పించి ప్రజలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అరెం రామారావు, మోకాళ్ళ రమేశ్, తాటి రవి, ఈసం ప్రవీణ్, తెల్లం నాగేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

*ఇల్లెందు, ప్రభాతవార్త :*

ఇల్లెందు పట్టణం, గ్రామీణంలో పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ప్రారంభమయ్యాయి. ఇల్లెందులో మొత్తం ఏడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంఈవో పిల్లి శ్రీనివాసరావు తెలిపారు. మొత్తం 1174 మంది విద్యార్థులకు గాను 1171 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, ముగ్గురు (3) విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేబీఎస్) ఇల్లెందులో 183 మందికి 183, సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ఇల్లెందులో 200 మందికి, 200 మంది, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఇల్లెందు కేంద్రంలో 199 మందికి 198 మంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెయిన్ రోడ్డు ఇల్లెందు కేంద్రంలో 169 మందికి 167 మంది, టీఎస్‌టీడబ్ల్యూఆర్ఎస్ బాలికలు సుదిమళ్ల కేంద్రంలో 200 మందికి 200 మంది, జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాల చల్లసముద్రంలో 89 మందికి, 89 మంది, టీడబ్ల్యూఏహెచ్ఎస్ బాలికలు రొంపేడు కేంద్రంలో 134 మందికి, 134 మంది పరీక్షకు హాజరయ్యారని ఎంఈవో తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో అన్ని సదుపాయాలు సక్రమంగా ఉన్నాయని, పరీక్షకు హాజరైన విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామని ఎంఈవో తెలిపారు.

## నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

*ఇల్లెందు, ప్రభాతవార్త :*

ఇల్లెందులోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహాసిల్దార్ కృష్ణవేణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చెక్కులను ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేయనున్నట్లు వెళ్లడించారు.

## కంటి వెలుగుతో అంధత్వం నుండి సంరక్షణ

*కామేపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*

సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమంతో అంధత్వం నుండి సంరక్షణ లభిస్తుందని కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు అన్నారు. జాస్తిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించారు. శిబిరం నిర్వహణ, సిబ్బంది పనితీరు, కంటి అద్దాల పంపిణీ, గ్రామస్తుల హాజరు వంటి అంశాలను పరిశీలించారు. శ్రీనివాసరావు స్వయంగా కంటి పరీక్షలు చేయించుకొని శిబిరానికి హాజరైన వారికి కంటి వెలుగు ప్రాధాన్యతను ప్రయోజనాలను వివరించి చైతన్యపరిచారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని తద్వారా కంటి వెలుగు శిబిరాలను విజయవంతం చేయాలని కోరారు. అంధత్వాన్ని తరిమేసి అందరికీ వెలుగులు అందించటమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ రాజశేఖర్, ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య, ఏఎన్ఎం భూలమ్మ, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో కంటివెలుగు ప్రారంభం



*ఇల్లెందు, ప్రభాతవార్త :*

పేదోడికి మరింత చేరువలో వైద్యాన్ని అందించేందుకు ప్రతి గ్రామానికి, ప్రతి తండాకు, ప్రతి బస్తీలోని ప్రజల వద్దకే బస్తీ దావాఖానాల ద్వారా వైద్య సేవల్ని ప్రభుత్వం అందిస్తుందని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో గల 13వ నెంబర్ బస్తీలో సోమవారం మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు కంటి లోపాలతో బాధపడుతున్న వారందరికీ కంటి లోపాలు సవరణతో పాటు అనుభవజ్ఞులైన వైద్య బృందంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తుందని తెలిపారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో వేల రూపాయలు వెచ్చించి చికిత్స చేయించుకోలేని నిరుపేదల పాలిట వారికి వరంగా వచ్చిందన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 83 శాతం మంది కంటి లోపాలు ఉన్న వారు చికిత్స తీసుకున్నారని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ జి.కవిత, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు, కౌన్సిలర్లు లలితశారద, పాబోలు స్వాతి, వాంకుడోత్ తార, సంద బింధు, రైతుబంధు సభ్యులు పులిగండ్ల మాధవరావు, బీఆర్ఎస్ నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు, సిలివేరి సత్యనారాయణ, ఈసం నరసింహారావు, ఎస్‌కే పాషా, రవితేజ, గిన్నారపు రాజేష్, మహమూద్, వెలుగు, వైద్య సిబ్బంది, మెప్మా సిబ్బంది, అంగన్‌వాడి సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## మహాసభ కరపత్రాల ఆవిష్కరణ



*ఇల్లెందు, ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) అనుబంధ జిల్లా మహాసభ విజయవంతం కోరుతూ సోమవారం ఇల్లెందులో కరపత్రాలను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్మికుల మస్టర్ అడ్డా వద్ద ఆవిష్కరించి జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల పనికి తగ్గట్టుగా వేతనాలు లేవన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అక్కడి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు ఇతర అలవెన్సులు రూ.5 వేలు ఇస్తున్నారని తెలిపారు. ఏపీలో చెల్లించే విధంగా తెలంగాణలో కూడా మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపల్ వర్కర్స్ ప్రథమ మహాసభను ఇల్లెందులోని ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో జరపనున్నామని, ఈ మహాసభను విజయవంతం చేయాలని మున్సిపల్ కార్మికులను కోరారు. కార్యక్రమంలో వేముల గురునాథం, మట్ల శ్రీను, నాయిని కృష్ణ, రమణ, భారతి, ఉమా, రఫీ, పాషా, మహేష్, సదా, సంజీవ్, మహేష్, రాకేష్, సంపత్, నందు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

*కామేపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో 10వ, తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైయ్యాయి. కామేపల్లి సెంటర్‌లో 187 కు 187 మంది విద్యార్థులు, ఎంజేపల్లి సెంటర్‌లో 176కు 176మంది మొత్తం 363 మంది విద్యార్థులు తొలిరోజు పరీక్షలకు హాజరైయ్యారు. కామేపల్లి పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరిండెంట్‌గా కామేశ్వరరావు, డిపార్ట్ మెంట్ ఆఫీసర్‌గా ఆర్.శ్రీనివాస్, ఎంజేపల్లి సెంటర్‌కు చీఫ్ సూపరిం డెంట్‌గా శాంతిసుధా, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా వి.కోమల్‌లు వ్యవహరిం చారు. ఆయా పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, డీసీఇబి సెక్రటరీ నారాయణ, ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లులు తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ, సిబ్బంది పనితీరు, విద్యార్థుల హాజరు ప్రక్రియను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిట్టింగ్ స్క్వాడ్‌గా గోవింద్రాల హెచ్‌ఎం జెట్టి రాంబాబు వ్యవహరించారు.




## జస్వంత్ యాదవ్ జయంతి వేడుకలు



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*

తెలుగుదేశం పారీటన అనుబంధ విద్యార్థి సంఘం టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు పనికర జస్వంత్ యాదవ్ 26వ జయంతిని ఇల్లెందు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు దాసరి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. జయంత్ యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ అధ్యక్షుడు ముద్రగడ వంశీ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు చందావత్ రమేష్‌బాబు, పట్టణ అధ్యక్షుడు దాసరి గోపాలకృష్ణ మాట్లాడుతూ జస్వంత్ యాదవ్ చిన్న వయసులోనే టీడీపీ కార్యక్రమాల్లో ఎంతో చురుకుగా పాల్గొనే వాడని, టీఎన్ఎస్ఎఫ్ చేసే విద్యారంగ పోరాటాల్లో తన పాత్ర కీలకంగా పని చేసేవాడని ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. కార్యక్రమంలో జస్వంత్ కుటుంబ సభ్యులు లిఖిల్, మనోజ్, టీడీపీ సీనియర్ నాయకులు శ్యామ్‌తివారి, మనుబోతుల నర్సన్న, అశోక్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు శ్రీవేద్, దేవరకొండ నవీన్‌లు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన ప్రతీ రైతుకు ఆర్థిక సహాయం అందాలి



*గుండాల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :*

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం ప్రకటించడంతో మండలంలో వ్యవసాయశాఖ అధికార్లు చేస్తున్న సర్వేల్లో హేతుబద్దత లేదని దీంతో రైతులు అన్యాయానికి గురౌతున్నారని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ జిల్లా నాయకులు, ఎంపిపి ముక్తి సత్యం, జడ్‌పిటిసి రామక్కలు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా జరుగుతున్న సర్వేల్లో అనేక ఆంక్షలు పెడుతున్నారని దీంతో రైతులకు పంట నష్టం అందే విధంగా లేదని ఆరోపించారు. పంట నష్టపోయిన రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఎకరాకు 10 వేల రూపాయలు అందించి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గుండాల సర్పంచ్ కోరం సీతారాములు, ఉప సర్పంచ్ మానాల ఉపేందర్, నరేశ్, రవి, వై వెంకన్న, గడ్డం లాలయ్య, అజ్‌గర్, సారయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లకోసం రైతుల తీవ్ర ఇబ్బందులు

*పెనుబల్లి రూరల్, మార్చి 03, ప్రభాతవార్త:*

పెనుబల్లి రాతోని ఎత్తిపోతల పథకం ఆయకట్టు కింద సుమారు 500 ఎకరాలు సాగు చేస్తున్న రైతులు నీళ్ల లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలోనూ నీళ్ల లేక ఎండిపోయే దశలో ఉండగా, స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చొవర తీసుకొని అధికారులు రైతులకు నీరందించే దిశగా ఆదేశించగా, కొంత ఉపశమనం దొరికిన్పటికీ తరు వాత వరి చివరి దశలో ఉండగా నీరందక రైతులు అనేక ఇబ్బందులు పడు తున్నారు. సాగర్ జలాలు మండలంనుంచి వస్తున్నాకానీ ఎత్తి పోతల పథకం ద్వారా రైతులందరికీ సరిపడ నీరందించకపోవడంతో చివరి దశలో ఎండి పోయే పరిస్థితి ఏర్పడింది. అధికారులు మళ్లీ చొరవ చూపి గతంలో సమస్య పరిష్కరించినట్లు నీరందించాలని కోరారు. ఒక ఎకరాకు రూ. 20 వేలు పెట్టుబడి అయిందని ఆఖరి తడి అందించక పోతే ఇంత కాలం పడిన శ్రమ వృదా అవుతుందని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

# కెసిఆర్‌ను గద్దె దించడమే ఎజెండా

## - యుద్ధం ఎప్పుడు వచ్చినా నా సైనికులు మీరే..-క్యాంప్ కార్యాలయ ప్రారంభంలో పొంగులేటి





దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త :
పార్టీ ఏమిటో తెలియదు.జెండా ఏమిటో తెలియదు.. కానీ నన్ను నమ్ముకున్న నాయకులకు, ప్రజలకు అండగా ఉంటాననే భరోసా,నమ్మకం మీ దగ్గర పొందగలిగానంటే ... మీరందరూ నా వెంట ఉంటున్నారంటే ..దటీజ్ శ్రీనన్న అంటూ మాజీ యంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆత్మీయంగా కార్యకర్తలతో, అభిమానులతో మాట్లాడారు. సోమవారం స్థానిక పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన పొంగులేటి క్యాంప్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిధులుగా విచ్చేశారు. కార్యాలయం ప్రారంభోత్సవ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చాలా సున్నితంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల యుద్ధం మరెంతో దూరంలో లేదు. అవి ఎప్పుడు వచ్చినా నా సైనికులు మీరే... అన్నారు. కొంతమందికి అనుమానం వస్తుంది, ఇప్పటికే జనవరి నెల నుండి అధికార ప్రభుత్వానికి వ్యతిరేకంగా, వారికి ఒక సవాల్‌గా మారి ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో అత్యధిక స్థానాలను గెలవడం ఖాయమని, పార్టీ ఏదైనా, జెండా ఏదైనా దిశా నిర్దేశం చేసే ఒక రాజకీయ శక్తిగా మీ శ్రీనన్న ఎదుగుతున్నాడంటే .. అంతా మీ ఆధరాబిమానాలే అన్నారు. తనను నమ్ముకున్న వారికి ఏనాడూ అన్యాయం చేయలేదని, చేయబోనని అనే భరోసా మీకు ఉండబట్టే నాతో కలిసి అడుగులు ముందుకు వేస్తున్నారని అన్నారు. స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులైతే నేమి, రాజకీయ నాయకులైతే నేమి బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు చేరుతాయనే సామెతను రుజువుచేశారని కొంత మనస్థాపం చెందారు. శ్రీనన్నకు రాజకీయ పదవి ఉన్ననాడు లబ్ది పొంది, నేడు కష్టాలలో ఉన్నప్పుడు కనుచూపుమేరలోనైనా కనిపించడంలేదంటే వారి ఇజ్జత్ కే వదిలేద్దామన్నారు. తెలంగాణ వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో మంచిగా నిలదొక్కుకో గలిగింది ఎవరయ్యా అంటే.. అది ఒక కల్వకుంట్ల కుటుంభం ఒక్కటే అన్నారు.

**తొమ్మిదినెలలు మోసిన తల్లి కనక తప్పుతుందా**

తొమ్మిది నెలలపాటు బిడ్డను మోసిన తల్లి కనకుండా తప్పదు కదా. అలాగే పార్టీ నుండి బయటకు వచ్చాక మన దారి మనం వెతుక్కోవడం తప్పుతుందా...? అది నేడో.. రేపో.. ఆ పార్టీయో, ఏ పార్టీయో .. తప్పదుకదా. అదికూడా అతి త్వరలోనే తేల్చే రోజు దగ్గరకు వచ్చింది అన్నారు. ఎందుకంటే ఒకసారి తీసుకున్న నిర్ణయం వలన నాటి నుండి నేటి వరకు ఉన్న రాజకీయ పరిణామాలు మీరు చూశారు. మరి ఇప్పుడు ఆచి తూచి నిర్ణయం తీసుకోవాలి కాబట్టే కాస్తం అలస్యం అవుతుంది తప్ప. మరే ఇతర కారణం లేదన్నారు. అదికూడా నా ప్రాణం కన్నా విలువైన అభిమానుల ఆలోచన మేరకే నిర్ణయం ఉంటుంది అన్నారు. ఏది ఏమైనా దమ్మపేట మండలానికి రాజకీయ చరిత్ర ఉంది. ఇక్కడ ప్రజలు సామాన్యులు కారు. ఎవరిని ఎప్పుడు ఎక్కడ కూర్చోబెట్టాలో తెలిసిన రాజకీయ విజ్ఞానవంతులు అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ నియోజకవర్గ శ్రీనన్న అభ్యర్థి జారె ఆదినారాయణ ను మీరంతా దగ్గరుండి అత్యదిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు,యరగొర్ల రాధాకృష్ణ, రావు గంగాధరరావు,చామర్తి గోపిశాస్త్రి,జూపల్లి ఉపేంద్రబాబు,పర్వతనేని ప్రసాద్,సాయిల నర్సింహారావు, చిన్నశెట్టి యుగంధర్,ఈశ్వర ప్రగడ నాగభూషణ్,ఆళ్ళ పండు,నాయుడు శ్రీను, గుర్రం మల్లేష్,మడకం రాజేష్, పసుమర్తి పెద్దబాబు, యస్కే పాషా, తదితరులు ఉన్నారు.

## గర్భిణీలకు సామూహిక సీమంతపు వేడుక



దమ్మపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:
మండల పరిధిలోని మల్కారం సెక్టార్ పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో సోమవారం పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమంలో కేంద్రం పరిధిలోని గర్భిణీలకు సాంప్రదాయబద్ధంగా సామూహిక సీమంతపు వేడుకను జరిపారు. ఈ సమావేశంలో సిడిపిఓ జ్యోతి పాల్గొని చిరుధాన్యాల ఆవశ్యకతపై గర్భిణీలకు, పిల్లలకు, కిషోర బాలికలకు అవగాహన కల్పించారు. చిరుధాన్యాల వలన పెద్దవారికి బిపి, షుగర్లు తగ్గుతాయని, వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం బేబీ షో కార్యక్రమం జరిపి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి, ఎంపిటిసి సావిత్రి, సూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవమి వేడుకల్లో ఎమ్మెల్యే మెచ్చా





అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:
శ్రీరామనవమి పురస్కరించుకొని జరుగుతున్న వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోమవారం పాల్గొన్నారు. అశ్వారావుపేట పట్టణంలోని వడ్డెరబజార్, చిన్నంశెట్టి బజార్‌లలో అదే విధంగా మండలంలోని నారంవారిగూడెం కాలనీలో గల రామాలయంలో జరుగుతున్న శ్రీరామనవమి 5వ రోజు పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి పుల్లారావు, సర్పంచ్ నారం రాధ, రాజమోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, ఆలపాటి రాము, ప్రకాష్‌రావు, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన టెన్త్ పరీక్షలు

### విద్యార్థులకు ఆల్‌దిబెస్ట్ చెప్పిన ఎంపిపి

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:
10వ తరగతి పబ్లిక్ పరీక్షలు అశ్వారావుపేట మండలంలో సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. టెన్త్ పరీక్షల నేపథ్యంలో విద్యాశాఖ ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని ఏర్పాట్లు చేసింది. వార్షిక పరీక్షల నిమిత్తం జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, బాలికల పాఠశాల, మండలంలోని సున్నంబట్టి పాఠశాల కేంద్రాలను ఏర్పాటు చేశారు. తొలిరోజు తెలుగు పరీక్షకు మొత్తం 506 మంది పరీక్షలు వ్రాయాల్సి ఉండగా 496 మంది విద్యార్థులు హాజరయ్యారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. కాగా పరీక్షా కేంద్రాలను మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య సందర్శించి పరిశీలించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులను ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి కలుసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.





పరీక్షలు మంచిగా ఎటువంటి ఒత్తిడి లేకుండా రాయాలని కోరారు.




## అభిమాని గిఫ్ట్‌కు శ్రీనివాసరెడ్డి ఫిదా



దమ్మపేట రూరల్ ,ఏప్రియల్ 3 ప్రభాతవార్త :
క్యాంప్ కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం ప్రక్కనే ఉన్న అభిమానిని పరామర్శించడానికి తన ఇంటికి వెళ్ళారు. క్యాంప్ కార్యాలయం అనంతరం మొదటి సారిగా తన అభిమాన నాయకుడు తనను పరామర్శించడానికి వస్తున్న నేపథ్యంలో గంగాధర శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా తయారుచేసిన ఓ రేడియం డిజిటల్ విత్ సిల్వర్ జ్ఞాపికను పొంగులేటి చిత్రంతో తయారు చేసి పోటో ఫ్రేమ్ రూపంలో అందించారు. దీనికి పొంగులేటి అభిమానులు, కార్యకర్తలతో పాటుగా తాను కూడా ఫిదా అయ్యారని అన్నారు. అంతేగాక గంగాధర భావన చే గ్లాస్ మెమొంటో జ్ఞాపికను కూడా అందజేశారు. పది నిమిషాలకు పైగా కుటుంభ సభ్యులతో ఆత్మీయంగా పలకరించిన అనంతరం ,ఇటీవల ప్రమాద వశాత్తు గాయపడిన సంగతి తెలుసుకున్నారు.తనవంతు ఆర్ధిక సహకారం అందజేయడం పట్ల బాదితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు,యరగొర్ల రాధాకృష్ణ, రావు గంగాధరరావు, చామర్తి గోపిశాస్త్రి,జూపల్లి ఉపేంద్రబాబు, పర్వతనేని ప్రసాద్,సాయిల నర్సింహారావు, చిన్నశెట్టి యుగంధర్,ఈశ్వర ప్రగడ నాగభూషణ్,ఆళ్ళ పండు,నాయుడు శ్రీను, గుర్రం మల్లేష్,మడకం రాజేష్, పసుమర్తి పెద్దబాబు, యస్కే పాషా, తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన టెన్త్ వార్షిక పరీక్షలు



దమ్మపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:
10వ తరగతి వార్షిక పరీక్షలు దమ్మపేట మండల వ్యాప్తంగా సోమవారం ప్రారంభం కాగా విద్యార్థులు ఉత్సాహంగా పరీక్షలు వ్రాశారు. మండలంలో టెన్త్ పరీక్షల కోసం విద్యాశాఖ అధికారులు మొత్తం ఐదు కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా తొలిరోజు తెలుగు పరీక్షకు గాను దుర్గం గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో 196 మందికి 193 మంది, దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 220 మందికి 219 మంది, నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 మందికి 100 మంది, దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో 196 మందికి 196 మంది, అంకంపాలెం గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో 116 మందికి 115 మంది హాజరు కాగా మొత్తం మీద 828 మందికి గాను 823 మంది హాజరయ్యారని ఐదుగురు గైర్హాజరు అయినట్లు మండల విద్యాశాఖ తెలిపింది. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

మహబూబాబాద్, ఏప్రిల్03, ప్రభాతవార్త
పదొవతరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. సోమవారం పత్తిపాకలో ఉన్న గుమ్మడూరు మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల బాలుర పాఠశాలలో పదొవతరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాల కల్పనపై ఉపాద్యాయులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యార్థులకు త్రాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్‌లు అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులను క్షణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఏమాత్రం ఏమరపాటుగా ఉండోద్దని ఉపాద్యాయులను ఆదేశించారు.

# బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణాలో పెనుమార్పులు

**-మరోసారి గెలిపించండి -ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం -సమన్వయంతో పనిచేయాలి**





*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 3*

తెలంగాణ రాష్ట్రంలో 3వ సారి బిఆర్ఎస్‌పార్టీని ఆదరించాలని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా బిఆర్ఎస్ పాలన కొనసాగుతుందని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ అన్నారు. సింగరేణి మండలం మాణిక్యారంలో సోమవారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాదించి ముఖ్యమంత్రి కెసిఆర్ పెనుమార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. నేడు తెలంగాణాలో 2014 కంటే ముందు ప్రస్తుతం ఉన్న పరిస్థితులు పరిశీలిస్తే ఎలాంటి అభివృద్ధి జరిగిందో స్పష్టమౌతుందన్నారు పంచాయతీలలో విద్య, వైద్యం, తాగునీటి సౌకర్యాలు కల్పించటంతోపాటు పంచాయతీల అభివృద్దే లక్ష్యంగా పాలన కొనసాగుతుందన్నారు. సంక్షేమ పథకాలను నిర్విరామంగా కొనసాగిస్తూ దేశానికే తెలంగాణ మార్గదర్శకంగా మారిందన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవడంతోపాటు సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తున్న ట్లు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాలలో పోడు భూములకు ఈనెలాఖరులో ప్రభుత్వం పట్టాలను అందజేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల ఫలితంగానే పెట్రో గ్యాస్ ధరలు పెరగడంతో ప్రజలపై ఆర్ధికంగా పెనుభారం పడిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడప గడపకు విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో అమలు అవుతున్న పథకాలను ఇతర రాష్ట్రాలలో అమలు చేసేందుకు యత్నిస్తున్నారన్నారు. గ్రామాల్లో పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు ఇటీవల ముఖ్యమంత్రి





అకాలవర్షాలకు జరిగిన నష్టాన్ని చూసి ఎకరాకు రూ. 10వేలు నష్టపరిహారం ప్రకటించారన్నారు. ఎన్నికల సమయంలో వివిధ పార్టీల వారు ప్రజల వద్దకు వస్తారని, ఆ పార్టీలను నిలదీసి పంపియ్యాలని సూచించారు. డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తుందన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న డిసిసిబిని సమూలంగా ప్రక్షాళన చేసి 12 పాయింట్లతో మొదటి స్తానం వచ్చేలా కృషి చేసారన్నారు. రైతు కుటుంబాల పిల్లలు విదేశాలలో చదువుకునేందుకు రూ. 40లక్షల విద్యాఋణాలను సమకూరుస్తుందన్నారు. రైతులు తీసుకున్న ఋణాలను సకాలంలో చెల్లించి ప్రబుత్వం అందిస్తున్న రాయితీలను పొందాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రైతుబంధు అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను అమలుచేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక మోడల్‌గా తయారుచేసిందన్నారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వం బావించి ఎన్నో పథకాలను అమలుచేస్తుందన్నారు రైతుకు ఆపద వచ్చిందంటే కెసిఆర్ ముందుకు వచ్చి అకాల వర్షాలకు దెబ్బతిని నష్టపోయిన రైతులకు పదివేల రూపాయలు అందజేయడం విశేషమన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులు పండగ శ్రీను, భూక్యా లక్ష్మణ్‌లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారావు, ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మాజీ ఆత్మకమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మహిళా పార్టీ అధ్యక్షురాలు బానోతు పద్మావతి, ఉపాధ్యక్షురాలు పవ్వుల నిర్మల, సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల రైతుసమన్వయ సమితి కన్వీనర్ ఈసాల నాగేశ్వరరావు, సొసైటీ వైస్‌చైర్మన్ ధారావత్ మంగీలాల్, పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, తోటకూరి పిచ్చయ్య నర్సింగ్ శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, తోటకూరి రాంబాబు, అడపా పుల్లారావు, ఎంపిటిసిలు శివరాత్రి పార్వతి, బానోతు రమేష్, భూక్యా సోనీ, సొసైటీ డైరక్టరు దేగల ఉపేందర్, మర్సకట్ల రోశయ్య, బానోతు సక్రు, శివరాత్రి అచ్చయ్య, భూక్యా వాగ్యా, దారావత్ బద్దూలాల్, ఈదర కోటేశ్వరరావు, షేక్ షఫీ, ఎర్రబెల్లి రఘు, జామ్లా, చాందినీ తదితరులు పాల్గొన్నారు.

## బోర్ల ఏర్పాటుకు అనుమతి ఇవ్వకపోతే జైలుకైనా వెళ్తా



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 3*

పోడు సాగు చేస్తున్న రైతుల భూముల్లో బోర్ల ఏర్పాటుకు అనుమతి ఇవ్వకపోతే జైలుకు వెళ్లటానికైనా సిద్ధమని ఎంపిపి మాలోతు శకుంతల అన్నారు. మాణిక్యారంలో సోమవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పోడు వ్యవసాయం జీవనాధారం చేసుకుని రైతులు బతుకుతున్నారని అయితే సాగునీటికోసం బోర్ల ఏర్పాటు చేసుకుంటే అటవీ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు ఈ విషయంలో ఎంఎల్ఏ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించేలా చూడాలన్నారు . పోడు సాగుదారులకు పట్టాలివ్వాలని లేనిచో వారి సమస్య సాధనకోసం పోరాటం చేయడానికి సిద్దమేనని అన్నారు. ఎందరో రైతులు పోడును నమ్ముకుని వ్యవసాయం చేస్తున్నారని ప్రభుత్వం రైతులను ఆదుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు.

## ఘనంగా ఛత్రపతిశివాజి వర్ధంతి వేడుకలు

*మరిపెడ, ఏప్రిల్03, ప్రభాతవార్త*

మండలంలోని ఏల్లంపేట గ్రామంలో సోమవారం ఛత్రపతి శివాజి మహరాజ్ వర్ధంతి సందర్భంగా ఛత్రపతిశివాజి యూత్ సభ్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శివాజి జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆవుల గోవర్ధన్, దండె బుచ్చిరాములు, గుండా దశరథ, కోశాధికారి బెత్తం అశోక్, ఉర్లుగొండ మహేష్, పాటి యాకన్న పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

**-ముగ్గురు మినహా అందరూ హాజరు**

**-పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డిఇఓ, మండల అధికారులు**



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 3*

కారేపల్లిలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో సోమవారం ముగ్గురు విద్యార్దులు మినహా అందరు విద్యార్దులు పరీక్షలు రాసారు. పరీక్షా కేంద్రాలను జిల్లావిద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, ఎంఆర్ఓ పి శ్రీనివాస్, ఎంపిడివో చంద్రశేఖర్, ఎంపిఓ రాజారావులు తనిఖీ చేసారు. పరీక్షా కేంద్రాలలో మౌలికవసతుల కల్పనపై ఆరా తీసారు. కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. కాగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 223 మంది విద్యార్దులకు 223 మంది హాజరయ్యారు ఆదర్శ పాఠశాలలో 250 మందికి 248 మంది , కోమట్లగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 185 మందికి 184 మంది హాజరయ్యారు. మండల విద్యాశాఖాధికారి జయరాజు మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు 45 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉన్నారని, పరీక్షా కేంద్రాలలో మంచినీటి సౌకర్యం కల్పించినట్లు చెప్పారు.




## కంటి వెలుగును ప్రారంభించిన ఎంపిపి



*వైరా, ఏప్రిల్03, ప్రభాతవార్త:*

వైరా మండలం పాలడుగు గ్రామంలో కంటి వెలుగు రెండో విడత శిబిరాన్ని ఎంపిపి పావని, సర్పంచ్ శీలం రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామంలో ప్రజలకు లయన్స్ ఐ హాస్పిటల్ నిర్వాహకులు వుంద్రు శ్యామ్‌బాబు పరీక్షలు నిర్వహించి ప్రభుత్వం అందించిన కళ్ళజోళ్ళని అందజేశారు. కళ్ళజోళ్ళు ఉపయోగించే విధానం ప్రజలకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాంధవి, పంచాయతీ కార్యదర్శి గరికపాటి కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు





*వైరా, ఏప్రిల్03, ప్రభాతవార్త:*

వైరాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మొదటి రోజు పరీక్షలకు 724 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. గవర్నమెంట్ హైస్కూల్ 160 మంది, గవర్నమెంట్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 141 మంది, టిఎస్ఆర్ఎస్ గర్ల్స్ హైస్కూల్‌లో 194కు 193 మంది, టిఎస్ఎస్‌డబ్ల్యూఆర్ఎస్ గర్ల్స్ హైస్కూల్ నందు 230 మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో త్రాగునీరు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు, ప్రతి పరీక్ష కేంద్రాలు కనీసం మందులతో పాటు ఏఎన్ఎం ఏర్పాటు చేశామని పరీక్షలు ఎటువంటి మాస్ కాపీలు తావులేకుండా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాలేదని తెలిపారు. మండల పరిధిలోని సిరిపురం పాఠశాలకు చెందిన గడల నాగప్రియ అనే దివ్యాంగురాలు గురుకుల విద్యాలయ సంస్థలో పరీక్షకు హాజరయ్యారు. నాగప్రియకు పరీక్షలు వ్రాసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## విద్యార్థులకు అల్పాహారం వితరణ



*వైరా, ఏప్రిల్03, ప్రభాతవార్త:*

వైరా 13వ వార్డులో ప్రాథమిక పాఠశాలలో రంజాన్ మాసం సందర్భంగా సోమవారం గౌస్యాబీ విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. సుమారు 40 మంది విద్యార్థులకు అల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరుగూడెంలో రూ.230 కోట్లతో ఫామాయల్ ఫ్యాక్టరీ

## - త్వరలో సీఎం కేసీఆర్‌చే భూమి పూజ -వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి



*సత్తుపల్లి,ఏప్రిల్ 3, ప్రభాతవార్త:* రాష్ట్రంలో రైతులను లాభసాటి పంటల సాగు వైపు ప్రోత్సహించే దానిలో భాగంగా నియోజవర్గ పరిధిలోని వేంసూరు మండలం, కల్లూరుగూడెం గ్రామంలో రూ.230 కోట్లతో ఫామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించ తలపెట్టినట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చెప్పారు. మండలంలోని కల్లూరుగూడెం గ్రామంలో 40 ఎకరాల ప్రభుత్వం స్థలంలో ఫామాయిల్ ప్యాక్టరీ నిర్మించడానికి రాష్ట్రానికి ఆయిల్‌ఫెడ్ సంస్థ స్వాధీనం చేసుకొని ముందుగా చుట్టూ ప్రహరీగోడ తదితర నిర్మాణ పనులు చే పట్టింది. ఇట్టి పనులను మరియు ఫ్యాక్టరీ స్థల ప్రదేశాన్ని సోమవారం వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ సంస్థ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డిలతో కలిసి ఆయన పరిశీలించారు అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల వివక్ష చూపడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఇబ్బందులు కలగకుండా రైతు బంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్ వంటి పథకాలు అందిస్తూ రైతు పక్షపాతిగా ఉంటున్నాడని మంత్రి అన్నారు.రాష్ట్రంలో వరి పంటల బదులుగా వాణిజ్య పంటలు, లాభాలు అర్జించే పంటలు సాగు చేసే విధంగా వ్యవసాయ అధికారుల సూచనల మేరకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దీనిలో భాగంగా రైతులకు లాభసాటి పంటైన ఫామాయిల్ పంటను ప్రభుత్వం ఎక్కువుగా ప్రోత్సహిస్తుందని, ఖమ్మం జిల్లాలో ఈ ఏడాది ఈ పంట సాగుకు ఇచ్చిన టార్గెట్‌ను ఆయిల్‌ఫెడ్, ఉద్యానవన శాఖ అధికారులు పూర్తి చేశారని వారందరికీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. కల్లూరుగూడెంలో రూ. 230 కోట్లతో నిర్మించనున్న ఫామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపనకు సీఎం కేసీఆర్ చేతుల మీదుగా భూమి పూజ చేయతలపెట్టామని ఈ ఫ్యాక్టరీ నిర్మిస్తే దాదాపు 200 మంది నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందని మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో నూనెగింజలు, పప్పుధాన్యాల పరిశ్రమలు కావాలని కేంద్రాన్ని కోరినాపట్టించుకోవలేదని, రాష్ట్రంలో ప్రత్యేక ఆహార మండలాలు ఏర్పాటుకు 1000 నుంచి 1500 స్థలాన్ని సేకరించనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు,ఆత్మ చైర్మన్ వనమా వాసు, ఉమ్మడి ఖమ్మంజిల్లా ఆయిల్ ఫెడ్ డివిజనల్ అధికారి, అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ ఆకుల బాలకృష్ణ, అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్, ఎంపిటీసి గొర్ల శ్రీనివాసరెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణారావులు ఉన్నారు.

### ముగిసిన పోషణ పక్వాడ్ కార్యక్రమాలు

*కల్లూరు, ఏప్రిల్ 03, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మార్చి 20వ తేదీ నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకు నిర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమాలు సోమవారం ముగిశాయి. మండల పరిధిలోని పలు గ్రామాలలో నాలుగు సెక్టార్లలో, అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు చిరుధాన్యాల ప్రాముఖ్యత, తల్లి పిల్లలపై వ్యాసరచన పోటీలు, కిశోర బాలికలకు చిరుధాన్యాలపై అవగాహన, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు రక్తహీనతపై అవగాహన, స్వయం సహాయక సంఘ సభ్యులకు చిరుధాన్యాల గురించి వివరించటం, అంగన్‌వాడీలలో చిరుధాన్యాల ప్రదర్శన, ప్రాముఖ్యత, యోగ, అంగన్‌వాడీలలో ఆరోగ్యవంతమైన పిల్లలకు ధృవీకరణ పత్రాలు అందించడం, లాంటి రోజు వారీ కార్యక్రమాలు నిర్వహించి గ్రామ గ్రామన వాడవాడలా పోషక పదార్థాలు, పోషక ఆహారం, దేహ దారుఢ్యంపై అంగన్‌వాడీలలో లబ్ధిదారులకు అవగాహన కల్పించడం జరిగిందని సిడిపిఓ కృష్ణకుమారి, ఏసిడిపిఓ రత్తమ్మ, పర్యవేక్షకులు,



భవాని, సుజాతలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రభావతి, జ్యోతి, వాణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం

*కల్లూరు, ఏప్రిల్ 03, ప్రభాతవార్త*

కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి రఘు మాట్లాడుతూ 2014 నుంచి మండలంలో పలు శాఖలలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందిన వివరాలను విద్య, వైద్య, విద్యుత్, ఉపాధి హామి, పంచాయితీ రాజ్, రెవెన్యూ, రోడ్లు భవనాలు, సెర్ప్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలలో ప్రజలకు అందిన శాశ్వత పనులు, అభివృద్ధి పనులు పూర్తి వివరాలకు నివేదికపరంగా అందించాలని అధికారులను ఎంపిపి కోరారు. ఈ కార్యక్రమాల్లో జట్పిటిసి అజయ్‌కుమార్, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిడిఓ రవికుమార్, నవ్యకాంత్, తబస్సుమ్,



సిడిపిఓ కృష్ణకుమారి, ఏపిఎం వెంకట రామారావు, పంచాయితీ రాజ్ ఏఈ వెంకటేశ్వరరావు, విద్యుత్‌శాఖ అధికారులు గణేష్, తిరుపతయ్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ ఎడ్యుకేషనల్ సొసైటి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

*ఎనుబల్లి, ఏప్రిల్ 03, ప్రభాతవార్త*

ఎస్ఎస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆఫ్ ఇండియా, తిరువూరు వారి ఆధ్వర్యంలో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అవసరమైన పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మండల పరిధిలోని అనేక గ్రామాల్లో చేతి పంపుల నిర్మాణం, వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం చేపడుతున్నారు. కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అడవిమల్లేలలో సోమవారం ఇటీవలే మూడు చేతి పంపులు నిర్మించి ప్రారంభించారు. అదే విధంగా గ్రామంలో అవసరమైన మరో రెండు చోట్ల మిని



వాటర్ ట్యాంక్‌లను సుమారు రూ. 2 లక్షల వ్యయంతో నిర్మించారు. నిర్మాణం పూర్తి చేసుకున్న ట్యాంక్‌లను ఎస్ఎస్ ఎడ్యుకేషనల్ సొసైటి ఆఫ్ ఇండియా చైర్మన్ మహమ్మద్ రఫి సోమవారం ప్రారంభించి ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షబ్బీర్, దస్తగిరి, సాయిలతో పాటు సర్పంచ్ మందడపు



అశోక్‌కుమార్, ఉప సర్పంచ్ గుంట్రు రమేష్, వార్డు సభ్యులు మూడు పద్మ, బత్తుల లక్ష్మి, షేక్ పర్వీన్, షేక్ హబీబ్, బడేమియా, మస్తాన్, హుస్సేన్, బాజి, దారావత్ రాములు, బత్తుల కృష్ణ, సైదులు, సోమమ్మ, పిచ్చమ్మ, నాగమణి, బత్తుల కృష్ణ, మూడు మోహన్‌రావు, దారావత్ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### వికలాంగులకు అండగా ఉంటాం

*కురవి, ఏప్రిల్03, ప్రభాతవార్త*

వికలాంగుల సమస్యలు తమదృష్టికి వస్తే వారి సమస్యలు పరిష్కరించి వారికి అండగా ఉంటామని మండలంలోని సీరోలు పోలీస్‌స్టేషన్ ఎస్సై నరేష్ అన్నారు. సోమవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధానకార్యదర్శి సయ్యద్ ఖాజా దివ్యాంగుల హక్కులచట్టం2016 49/2016-18 పుస్తకాన్ని ఎస్సై నరేష్‌కు అందించారు. పోలీసుల సహాయ సహకారాలు వికలాంగులకు ఎల్లప్పుడు ఉండాలని కోరగా అందుకు ఎస్సై భరోసా ఇవ్వాడంతో సయ్యద్ ఖాజా హర్షం వ్యక్తం చేశారు.






### ఆర్అండ్‌బి శాఖ నిర్వాకంతో ఇబ్బందులెదుర్కొంటున్న ప్రజలు

#### - తారు వేయకుండా అర్థాంతరంగా నిలిపివేసిన పనులు

*కల్లూరు, ఏప్రిల్ 03, ప్రభాతవార్త*



సత్తుపల్లి డివిజన్ ఆర్అండ్‌బి శాఖ నిర్వాకం వలన కల్లూరు మండలంలో పలు గ్రామాల ప్రజలకు ఇబ్బంది లెదుర్కొంటున్నారని కల్లూరు మండల వినియోగదారుల సంక్షేమ మండలి అధ్యక్షులు నలజాల మంగపతి అన్నారు. రంగాపురం టూ చెన్నూరు తారురోడ్ నిర్మించడం కొరకు 2022లో తెలంగాణ ప్రభుత్వం డిఎంఎప్టి ఫండ్స్ నుండి రూ. 5 కోట్లు నిధులు మంజూరు చేసింది. మొత్తం ఐదు కిలోమీటర్లు తారు రోడ్డు నిర్మించారు. రోడ్డు మధ్యలో 20 మీటర్ల దూరం తారు వేయకుండా అర్ధాంతరంగా నిలుపుదల చేశారు. ఆ 20 కిలోమీటర్ల దూరం పెద్ద గుంటలాగా ఉండి వివిధ గ్రామాల ప్రజలు ప్రయాణం చేయాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు వస్తే తారు వేయకుండా వదిలేసిన ప్రాంతంలో నీరు నిలబడి దారి కనబడక వాహనదారులు ప్రమాదాలకు గురి కావాల్సి వస్తుందని వాపోతున్నారు. రూ. 5 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి రోడ్డు నిర్మించి మధ్యలో 20 కిలోమీటర్ల రోడ్డు తారు వేయకుండా వదిలివేస్తే ఆ రోడ్డు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందని ఆర్అండ్‌బి అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వర్షాలు రాకముందే ప్రజలు మేలుకోరి తారు వేయకుండా వదిలేసిన భాగాన్ని పూర్తి చేయించగలరని ఆర్అండ్‌బి శాఖను ప్రజలు కోరుతున్నారు.

### పేరువంచలో చలివేంద్రం ప్రారంభం



*కల్లూరు, ఏప్రిల్ 03, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దొడ్డా శ్రీనివాసరావు, పరిమి భరత్, ఆళ్ళకుంట నరసింహారావు, యనుముల రాము, నల్లగట్ల పుల్లయ్య, గాదె కిరణ్, జే. గోపాలరావు, కోట ఉపేంద్ర, కొండపల్లి మురళి, కీసర జీవన్, షేక్ సైదులు, మట్టెల రవీంద్ర, బైరెడ్డి సురి, తురక వంశీ, పరిమి హరినాథ్, ఆవుల యుగంధర్, మెంతుల అనిల్, వెంకటాచారి, ఏసురెడ్డి, ప్రసన్నచారి, గుమ్మ అనిల్, రాయల కృష్ణ, పరిమి రాజశేఖర్, పరిమి నాగరాజు, గుమ్మా సతీష్, ఉగ్గం రామకృష్ణ, ప్రదీణ్, గ్రామ నాయకులు మోహన్‌రెడ్డి, కీసర శ్రీను, వెంకటేశ్వరరావు, ప్రసాద్, నాగయ్య, సుధాకర్, కోటయ్య పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

*కల్లూరు, ఏప్రిల్ 03, ప్రభాతవార్త*

కల్లూరులో సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, గురుకుల కళాశాలలో రెండు కేంద్రాలు, చిన్నకోరుకొండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 704 మంది విద్యార్థులకు ఒకరు గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్ తెలిపారు. ఐదు కేంద్రాలలో మొత్తం 50 మంది సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రశాంతంగా అన్ని సౌకర్యాలతో ఆహ్లాదకరమైన వాతావరణం, ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పరీక్షలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ 13వ తేదీ వరకు ఉదయం గం. 9.30 నుంచి 12.30 వరకు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థినీ విద్యార్థులు 704 మంది ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.

# మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

### - హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ప్రతి మూడు నెలలకొకసారి మండల వ్యాప్తంగా జరిగిన పనులపై సమీక్షించాల్సిన సర్వసభ్య సమావేశానికి కొంతమంది అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతుందని, హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలో ఉన్న బెల్ట్ షాపులను నివారించడంలో ఎక్సైజ్ అధికారులు విఫలమయ్యారని, ప్రజలపై ఎమ్మార్పీ ధరల




కంటే ఎక్కువ వసూలు చేస్తూ సిండికేట్ వ్యాపారస్తులను ప్రోత్సహిస్తున్నారంటూ ఎక్సైజ్ అధికారులపై మండిపడ్డారు. అదేవిధంగా అంగన్‌వాడీ సెంటర్లలో ఆయాలు సరిగ్గా పనిచేయడం లేదని, అంగన్‌వాడీ కేంద్రాలకు ఏదో మొక్కుబడిగా వస్తూ పిల్లలను వదిలేసి వెళ్తున్నారని అన్నారు. బాలింతలకు, గర్భిణీలకు అందించాల్సిన సౌకర్యాల గురించి తెలపాలని, మిషన్ భగీరథ నీళ్ల అన్ని గ్రామాలకు అందడం



లేదని, నీళ్ల రాక నెలల తరబడి వేచి చూస్తున్నారన్నారు. భక్తరామదాసు ఎత్తిపోతల ద్వారా కొన్ని చెరువులకు లింకు కాల్వలు లేక నీళ్ల చెరువులకు అందట్లేదని, వెంటనే ఆ సమస్యని పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు కోరారు. సర్వసభ్య సమావేశానికి హాజరకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని, వారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ మంగీలాల్ నాయక్, ఎంపీడీవో జయరామ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 100 ఏండ్ల చరిత్రను ఇంటింటికీ తీసుకెళ్దాం

ఖమ్మం రూరల్ ప్రభాతవార్త :

మతోన్మాద బిజేపీపై సంకల్పించిన ప్రజాపోరు యాత్రలో 100 ఏండ్ల భారత కమ్యూనిస్టు(సీపీఐ) చరిత్రను ఇంటింటికీ తిసుకెళ్దామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలంలో వరంగల్ క్రాస్ రోడ్ కాస్నా తండా గ్రామాలలో శాఖా సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ..మానవాళికి పెను ప్రమాదంగా పరిణమిస్తున్న బిజెపి చాపకింద నీరుల మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని అన్నారు. అన్ని కులాలు, మతాలకు నిలయమైన భారత దేశంలో బిజెపి మాటున ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని వ్యాప్తి చేసే కుట్రలు పన్నుతున్నారని అన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను చౌకబారుగా వారికి కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. బిజెపి ప్రభుత్వ పాలనలో కొనసాగుతున్న రాష్ట్రాల్లో విధ్వంసం మత పిచ్చి తప్ప అభివృద్ధి ఎక్కడా జరగలేదని ఆరోపించారు. బిజెపి మనువాద సిద్దాంతాన్ని సిపిఐ శ్రేణులు



పల్లెల్లోని ప్రజలకు తెలియజేస్తూ వారిని చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ నెల 20న వరంగల్ క్రాస్ రోడ్డులో నిర్వహించనున్న ముగింపు బహిరంగ సభకు అధికసంఖ్యలో శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెడకంటి చిన్న వెంకటరెడ్డి,అజ్మీర రామ్మూర్తి నాయక్, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు బానోత్ రామ్మూర్తి ,ఏలూరి భాస్కర్, కోటా శ్రీనివాస్‌రెడ్డి, లాలయ్య, శివరాజు, యువజన సంఘం నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు ఏరియాలో పర్యటించిన సేఫ్టీ జీఎం



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు ఏరియాలో సేఫ్టీ జీఎం (కార్పోరేట్) గురువయ్య సోమవారం పర్యటించారు. జేకే-5 ఉపరితలగని సమీపంలోని సోలార్ ఫవర్ ప్లాంట్‌లో పాటిస్టున్న భద్రత నియమాలను సోలార్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇన్ వర్డర్ రూమ్, బ్యాటరీ రూమ్, చార్ట్ కంట్రోలర్ ఇతర ప్రదేశాలను తనిఖీ చేసి సోలార్ సిబ్బందికి తగు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం జేకే-5 ఓసీని సందర్శించి వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను తెలిపారు. ఉద్యోగులతో మంటలు ఆర్పే పరికరాలు ఉపయోగించు విధానాన్ని అడిగి తెతులుసుకున్నారు. ముఖ్యంగా పాటించవలసిన రక్షణ సూత్రాలు తగు సూచనలు చేస్తూ ఎప్పుడూ విధిగా రక్షణ సూత్రాలు పాటిస్తూ పనిలో ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాసు, ఇంజనీర్ జి.ప్రభాకర్‌ఱావు, ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం వర్‌కషాప్ శేఖర్‌బాబు, గని మేనేజర్ పి.పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, సోలార్ ఇంజనీర్ వీరానాయక్, సర్వే అధికారి నాదేశ్వరరావులు పాల్గొన్నారు.

## జేకే ఓసీలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఓసీలో ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లను సోమవారం పంపిణీ చేశారు. ప్రాజెక్టు ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సింగరేణి యాజమాన్యం ఉద్యోగులు దాహార్తిని తీర్చేందుకు నాణ్యమైన మజ్జిగ ప్యాకెట్లను అందజేస్తుందన్నారు. ఉద్యోగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఉద్యోగుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో మేనేజర్ పులి పూర్ణచందర్, ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, జి.శ్రీహరి, రంగనాథ్, ఫిట్ సెక్రటరీ జి.సంజీవరావు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి భవనంలో చిరుధాన్యాల ప్రదర్శన

సత్తుపల్లి, ఏప్రిల్ 03, ప్రభాతవార్త:



సత్తుపల్లి స్త్రీ శక్తి భవనంలో ఐడిసిడిఎస్, సెర్ప్ ఆధ్వర్యంలో పోషణ పక్షం సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. సిడిపివో కొండమ్మ, ఎంపివో కృష్ణ ఆరోగ్య పోషణకు తీసుకోవాల్సిన చిరు ధాన్యాలైన రాగులు, కొర్రలు, సజ్జలు, తీసుకునే విధానంపై వివరించారు. అనంతరం ఐసిడిఎస్ టీచర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం జెవి. సుబ్బారావు, మహాలక్ష్మి, రమాదేవి, రజని, సీసీలు రామారావు,నరేందర్,కృష్ణ పాల్గొన్నారు.

## రాష్ట్ర నిర్మాణానికి తొలి వేగుచుక్క కొమరయ్య

కామేపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

దొడ్డి కొమరయ్య స్ఫూర్తి ద్వారానే తెలంగాణ సాధించుకున్నామని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. పండితాపురం గ్రామంలో సోమవారం దొడ్డి కొమరయ్య 96వ, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అని నినదించారు. కొమరయ్య జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని,జనగామ జిల్లాకు దొడ్డి కొమరయ్య జిల్లాగా నామకరణం చేయాలని,మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమలో పాటిబండ్ల ప్రసాద్, భూక్యా నాగేంద్ర బాబునాయక్, మేకల మల్లిఖార్జునరావు, చింతల పెద్ద వెంకయ్య, బానోత్ వీరనాగులు, గుగులోత్ కిషన్, మేకల మహేష్‌బాబు, వెంకన్న, బాబు పాల్గొన్నారు.

## తాళ్ళగూడెం మాజీ సర్పంచ్ లకావత్ శివ మృతి

కామేపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

టేకులతండా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తాళ్ళగూడెం పంచాయితీ మాజీ సర్పంచ్ లకావత్ శివ సోమవారం మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందాడు.శివ మరణ వార్తను తెలుసుకొని ఆయన పార్థివ దేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాలతో మండల కాంగ్రెస్ కమిటీ పక్షాన ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో గింజల నర్సింహారెడ్డి, బానోతు వెంకట్‌ప్రవీణ్‌కుమార్‌నాయక్, దమ్మాలపాటి సత్యనారాయణ, రెడబోతు గోపిరెడ్డి, లకావత్ సునీత, లకావత్ బాలాజీ, రెడియా తదితరులు పాల్గొన్నారు.




## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



నేలకొండపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

కంటి వెలుగు శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బి.రాంబాబు వెల్లడించారు. సోమవారం నాచేపల్లి గ్రామం నందు కంటి వెలుగు శిభిరంను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. కంటి వెలుగు శిభిరం ఉపయోగపడుతుందా లేదా అని ఆయన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్, హెచ్‌ఇవోలు వీరన్న, చంద్రశేఖర్, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ మణిబాబు, పిఎంవోవో ప్రవీణ, ఏఎన్ఎం యశోద, ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలి

నేలకొండపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



నేలకొండపలి ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, నెలకు నాలుగు సెలవు దినాలు ఇవ్వాలని ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు డిమాండ్ చేసారు. సోమవారం ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రగతిశీల ప్రోగ్రసివ్ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ కార్మికులు నేలకొండపల్లి సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్‌కు వినతిపత్రం అందచేసారు. అనంతరం, ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతన చట్టంను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వ్యవస్థ ఉండదని చెప్పిన ముఖ్యమంత్రి కేసిఆర్ నేటికి అదే వ్యవస్థను కొనసాగించడం సిగ్గుచేటని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు హీరాలాల్, కమలమ్మ, రమాదేవి, ఆనంద్, శ్రీలత, రంగమ్మ, కౌసల్య, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మొదటిరోజు 10వ తరగతి పరీక్ష ప్రశాంతం

ముదిగొండ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :

మండల పరిధిలోని 10వ తరగతి పరీక్షా కేంద్రాలు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో 5ఏర్పాటు చేయగా ముదిగొండ హైస్కూల్‌లో మినహా మిగతా 4పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు పూర్తిస్థాయిలో హాజరైనట్లుగా ఎంఈవో ఇందిరాజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ముదిగొండ మండలంలో మొత్తం 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు 541 మంది పరీక్ష రాయాల్సి ఉండగా ముదిగొండ హైస్కూల్‌లో పరీక్షా కేంద్రంలో ఇద్దరు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని, అందువల్ల 539మంది విద్యార్థులు మొదటి రోజున పరీక్షకు హాజరయ్యారని తెలిపారు.

## 5న చలో పార్లమెంట్‌ను జయప్రదం చేయండి

నేలకొండపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

కేంద్ర బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేట్, మతోన్మాద అనుకూల విధానాలను, రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5వ తేదీన చేపట్టిన చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనిమండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు చలో పార్లమెంట్ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. విలేకరులతో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించినట్లు ఆయన చెప్పారు.

# పేదలు-రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

## కార్యకర్తలు, లబ్దిదారులే పార్టీకి బలం -బలగం

## ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి నిరంజన్ రెడ్డి



**సత్తుపల్లి,ఏప్రిల్ 3, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో పేద ప్రజలు, రైతుల అభివృద్ధే ధ్యేయంగా శక్తి వంచన లేకుండా పనిచేసే ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం, భీరాపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా వ్యవసాయశాఖ మంత్రి ఎస్. నిరంజన్‌రెడ్డి హాజరై ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వాలు అమలు చేయలేనటువంటి సంక్షేమ పధకాలైన రైతుబంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్; కళ్యాణలక్ష్మీ, షాదీ ముభారక్, సిఎం రిలీఫ్‌ఫండ్ వంటి ఎన్నో సంక్షేమ పధకాలు ప్రవేశపెట్టిన దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. కోట్లాది రూపాయల సంక్షేమ పధకాలు మారుమూల గ్రామాలలో సైతం ప్రతి ఇంటికి మధ్యవర్తులు లేకుండా రాజకీయాలకు అతీయుతంగా నేరుగా లబ్ధిదారులకే పధకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వమని ఆయన అన్నారు. కేంద్రం సహకరించకపోయినా పేద ప్రజలు, రైతుల అభివృద్ధి కొరకు కృషి చేసే సిఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని కార్యకర్తలు, లబ్దిదారులే కొండంత అండ, బలగంగా ఉండాలని మంత్రి కోరారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే పట్టుదలతో సిఎం కేసీఆర్ పనిచేస్తున్నారని, తెలంగాణలో కొనసాగుతున్న పధకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని ఆయన అన్నారు. నియోజవకర్గంలో ప్రజల అభివృద్ధి కోసం నిత్యం కష్టపడి ఎన్నో సంక్షేమ పధకాలు మంజూరు చేయిస్తున్న శ్రమజీవి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను రానున్న ఎన్నికలలో మీరంతా దీవించాలని మంత్రి నింరజన్‌రెడ్డి ప్రజలను, కార్యకర్తలను, అభిమానులను కోరారు. పారిశ్రామిక వేత్తగా ఉన్న నన్ను రాజ్య సభ సభ్యులుగా గుర్తించి పధవి ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అదే స్థాయిలో ప్రజలకు సేవచేసి నా పై నమ్మకంతో ఇచ్చిన ఈ ఎంపి పధవికి న్యాయం చేస్తానని ప్రముఖ వ్యాపారవేత్త, హెటిరో డ్రగ్ అధినేత,ఎంపి బండి పార్థసారథిరెడ్డి అన్నారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనకు 40 ఏళ్ల నుంచి పరిచితులని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అభివృద్ధికి బాటలువేశారని ఈ సందర్భంగా ఎంపి బండి అన్నారు. హెటిరో డ్రగ్ కంపెనీలో పని చేస్తున్న 40 వేల మంది ఉద్యోగులలో వేంసూరు మండలం నుంచే ఎక్కువ మంది ఉపాధి పొందుతున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ప్రజల మధ్య ఉండి అభివృద్ధి ప నులు చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను వచ్చే ఎన్నికలలో ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. గతంలో కరువు మండలంగా ఉన్న వేంసూరు మండలాన్ని ప్రభుత్వం నాకు ప్రకటించిన అవకాశంతో తన వంతు కృషితో సస్యశ్యామలం చేశానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సిఎం కేసీఆర్ ముందు చూపుతో రైతాంగానికి ఉపయోగపడటానికి ఎంతైనా ఖర్చు చేస్తున్నారని, సీతారామ ప్రాజెక్టు ఫెండింగ్ పనులు, మరియు సత్తుపల్లి ట్రంకు పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మంజిల్లాకు సాగునీరందించాలని ఇటీవల సీఎం కేసీఆర్‌ను అడగగా ఆయన వెంటనే స్పందించి అధికారులకు ఫోన్ చేసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పెండింగ్ నిధులు విడుదలచేయాలని సిఎం ఆధేశించారని ఈ సందర్భంగా తుమ్మల గుర్తు చేశారు. వ్యాపార వేత్తగా ఉంటూనే గతంలో బండి పార్థసారథిరెడ్డి ఈ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, తనకు ఎంతో కాలం నుంచి పరిచితులని తుమ్మల అన్నారు. చిల్లర రాజకీయాలతో దుష్ప్రచారం చేస్తున్నవారికి రానున్న రోజులలో ప్రజలే బుద్ది చెబుతారని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. తాను ప్రజల అ భివృద్ధి కోసమే పనిచేస్తున్నాను తప్ప నీచ, నికృష్ట రాజకీయాలు చేయడం లేదని విమర్శించే వారు గతాన్ని ఒకసారి ఆలోచించుకోవాలని ఎమ్మెల్యే సండ్ర హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు,ఆత్మ చైర్మన్ వనమా వాసు, ఎంపీటిసి పగుట్ల వెంకటేశ్వరరావు,జెడ్పిటీసి ఎం. సుమలత, పార్టీ మండల అద్యక్షులు పాల వెంకటరెడ్డి, ఎంపిటీసీ గొర్ల శ్రీనివాసరెడ్డి, డీసీసీబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈ ఏడాది 750 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలి: సీఎండీ శ్రీధర్



**కొత్తగూడెం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:**
సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 750 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి ఈ ఏడాదిలో ప్రారంభం కానున్న నాలుగు కొత్త ఓసీల నరుంచి నిర్దేశిత ఉతనపత్తిని సాధించడం అత్యంత కీలకమని సంస్థ సీఎండీ శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఆయన సంస్థ డైరెక్టర్లు, అడ్వైజర్లతో అన్ని ఏరియాల జీఎంలతో సమీక్షించారు. గత ఆర్థిక సంవత్సరంలో సంస్థ తన చరిత్రలోనే అత్యధికంగా 671 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 418 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీ సాధించడం పట్ల హర్షం ప్రకటిస్తూ ఏరియాల జీఎంలకు, కారఇ్మకులు, అధికారులకు అభినందనలు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో ఐదు ఏరియాల, 11 ఓసీలు, 8 గనులు నూరుశాతం కన్నా ఎక్కువ ఉతనపత్తి చేశాయని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 750 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించడానికి ఇదే స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. ఈ భారీ లక్ష్య సాధనలో అన్ని అనుమతులు లభించిన ఒడిశా రాష్ట్రంలోని నైనీ ఓసీ, కొత్తగూడెంలోని వీకే ఓసీ, ఇల్లెందులోని జేకే వోసీ విస్తరణ గని, గోలేటి ఓసీ నుంచి తీసే 104 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చాలా కీలకం అన్నారు. నైనీ బగ్గు బ్లాక్‌కు అన్ని అనుమతులు లభించాయని, ఆ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మరింత సహకరిస్తే అక్కడ ఈ ఏడాది 60 లక్షల టన్నుల బొగ్గు, వచ్చే ఏడాది 100 లక్షల టన్నులు, ఆ తర్వాత నుంచి ఏడాదికి 150 లక్షల టన్నుల చొప్పున బొగ్గు ఉతనపత్తి చేసే అవకాశం ఉందన్నారు. అలాగే కొత్తగూడెంలో వీకే ఓసీకి సంబంధిచి దాదాపు అన్ని అనుమతులు సాధించామని, అటవీ అనుమతులు కూడా రానున్నాయన్నారు. కేంద్రం వేలంలో ఉంచిన సింగరరేణికి సంబంధించిన నాలుగు గనులు కూడా తిరిగి సింగరేణికే కేటాయించేందుకు సానుకూలత కనిపిస్తోందని అన్నారు. దీనిని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రత్యేక కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఎక్కడ ఉత్పత్తికి అవకాశం ఉందో అక్కడ మరింత ఎక్కువ శ్రద్ధ వహించి ఉత్పత్తిని పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బలరాం, డి.సత్యనారాయణరావు, ఎన్‌వీకే శ్రీనివాస్, అడ్వైజర్ సురేంద్ర పాండే, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ జే.ఆల్విన్, ఎం.సురేష్, జీఎం నరసింహారావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## దిగ్విజయంగా పోషణ పక్వాడ

### - ప్రత్యేకంగా అభినందించిన కలెక్టర్ అనుదీప్



**కొత్తగూడెం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:**
పోషణ లోప నివారణకు చేపట్టిన పోషణ్ పక్వాడ కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించడం పట్ల కలెక్టర్ అనుదీప్ జిల్లా మాతా శిశు సంక్షేమశాఖ సిబ్బందిని అభినందించారు. సోమవారం పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఐడీవోసీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌ను కలెక్టర్ పరిశీలించారు. గత నెల 20వ తేదీ నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు జిల్లాలోని 2060 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. పోషణ్ పక్వాడ కార్యక్రమాల్లో పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న చిన్నారులు, కిషోర బాలికలకు చిరుధాన్యాలు ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. పోషణ పక్వాడ కార్యక్రమాలను ప్రతీ రోజు ఆన్‌లైన్ చేసినట్లు చెప్పారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీల ఆరోగ్య పరిరక్షణకు, పోషక లోపాన్ని అధిగమించేందుకు చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడంపై అవగాహన కల్పించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో స్వర్ణలత లెనీనా, సీడీపీవోలు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తుండాలి

### -అర్హులను పరిశీలించి సకాలంలో ఋణాలు మంజూరు చేస్తాం

### -ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్

**భద్రాచలం ప్రభాతవార్త:**



10వ తరగతి పరీక్షలు ప్రారంభమైనందున ఆశ్రమ, గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వాతావరణ పరిస్థితులను బట్టి వారికి వైద్య పరీక్షలు చేయిస్తూ ఉండి పరీక్షలు సక్రమంగా రాసేలా సంబంధిత ఏటీడీఓలు, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్), ఇంచార్జ్ ఆర్సీఓ(గురుకులం) డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ అధికారిక పనులపై వెళ్లినందున, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, ఐటీడీఏ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు గిరిజనులకు అందేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా రుణాల అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ(పవర్) మునీర్ పాషా, డిఎస్ఓ ప్రభాకర్‌రావు, మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాల సిబ్బంది ప్రమీల బాయ్, వెంకటేశ్వర్లు, దుర్గయ్య, బాలమల్లు, రాజాచార్యులు, రాందాస్, అపర్ణ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.